RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 17 సెప్టెంబర్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:94

## కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ.. 30 రోజుల్లో నివేదిక: రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

**ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ**

**నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన**

**ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన**

**కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.



కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు.

జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు.

అదే సమయంలో, ఎల్బీనగర్ పరిధిలోని జీవో 118 కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సుమారు 9,500 మందికి త్వరలోనే శుభవార్త అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## 22ఏ భూములపై గుడ్‌న్యూస్.. సీఎం రేవంత్ కీలక హామీలు

**22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించినట్లు సీఎం వెల్లడి**

**యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని ప్రకటన**

**పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని హామీ**

**పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తామని భరోసా**

**క్రమబద్ధీకరించిన, వేలం భూములకు 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామన్న రేవంత్**

22ఏ భూముల సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు.

అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు.

ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు.

ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్ కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు.ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు.

## సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

**సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్ట్రం వేర్వేరు పేర్లతో వేడుకలు**

**కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్**

**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ**

**రాష్ట్రంలో 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహణ**

**సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వేడుకలు**



హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది.

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

## సెమీకండక్టర్ రంగానికి రెడ్ కార్పెట్..

### సింగపూర్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

**తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్న సింగపూర్ బృందం**

**రాష్ట్రంలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయన్న ముఖ్యమంత్రి**

**సెమీకండక్టర్ పరిశ్రమకు పూర్తి స్థాయిలో సహకారాన్ని అందిస్తామని హామీ**



భవిష్యత్తు ప్రపంచ సాంకేతిక రంగాన్ని, కృత్రిమ మేధస్సు విప్లవాన్ని శాసించబోతున్న సెమీకండక్టర్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే వ్యూహంలో భాగంగా, రాష్ట్రంలో సెమీకండక్టర్ పరికరాలు, చిప్ డిజైనింగ్, తయారీ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది.

ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా, తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం ప్రకటించింది. శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శాశ్వత కార్యదర్శి (ఇంధన, వాణిజ్య విభాగం) అగస్టిన్ లీ నేతృత్వంలోని బృందం భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపింది.

రాష్ట్రంలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ పరిశ్రమలకు పూర్తి స్థాయిలో అనుమతులు, సబ్సిడీలు, సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను కేవలం పర్యాటక రంగంలోనే కాకుండా అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. నెట్-జీరో కార్బన్ విధానంతో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ, తొలిదశ మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, నైట్ ఎకానమీ ప్రణాళికలను సింగపూర్ బృందానికి వివరించారు.

ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు తమ ఆఫ్-షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాబోయే డిసెంబరు నెలలో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు సింగపూర్ బృందాన్ని సీఎం అధికారికంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు కూడా పాల్గొన్నారు.

## లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు: ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు

**236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం**

**అన్ని వర్గాలను బలోపేతం చేసేలా రుణాలు అందించాలని బ్యాంకర్లకు చంద్రబాబు సూచన**

**రుణాల మంజూరులో కొన్ని బ్యాంకులు వెనుకబడటంపై సీఎం అసంతృప్తి**

**రుణాల చెల్లింపులో ఎస్హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 అని ప్రశంస**

**పీఎం సూర్యఘర్ పథకానికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి**

**కౌలు రైతులకు రుణసాయం పెంచాలని బ్యాంకులకు దిశానిర్దేశం**

రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా రుణాలను అందించాలని, లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. అమరావతిలో బుధవారం జరిగిన 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన పాల్గొని, వివిధ అంశాలపై అధికారులకు, బ్యాంకర్లకు కీలక దిశానిర్దేశం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేనప్పుడు ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల మొత్తం గతంతో పోలిస్తే పెరిగినప్పటికీ, ఆశించిన స్థాయిలో మంజూరు జరగలేదు. కొన్ని బ్యాంకులు ఇంకా వెనుకబడే ఉన్నాయి. ఈ పరిస్థితి మారాలి" అని అన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యం ఉందని, ఇందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు అందించి సహకరించాలని కోరారు.

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు రుణాల చెల్లింపులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. "రుణాలు తీసుకున్న వారిలో 99 శాతానికి పైగా మహిళలు సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారు. ఈ విషయంలో ఏపీ ఎస్‌హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలిచారు. కేవలం 0.67 శాతం మంది మాత్రమే చెల్లింపుల్లో విఫలమవుతున్నారు. వీరి నుంచి బకాయిలు వసూలు చేసేందుకు'వన్ టైమ్ సెటిల్‌మెంట్' (ఓటీఎస్) విధానంపై ఆలోచించాలని బ్యాంకుల కు సూచిస్తున్నాను" అని వివరించారు.



రాష్ట్రంలో 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ఎల్‌నినో కారణంగా కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతికూలతలను అధిగమించి ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, రాష్ట్ర వ్యవసాయ రంగంలో కీలకమైన కౌలు రైతులకు రుణాలు సమృద్ధిగా అందించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని ఆయన కోరారు.

# ప్రజాబలం

## 17 సెప్టెంబర్ 2026 గురువారం

### యూసీసీకి గ్రీన్ సిగ్నలా... రెడ్ సిగ్నలా

ఉమ్మడి పౌరస్మృతి విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. 2029 లోక్ సభ ఎన్నికలకు ముందే దేశ వ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో దీనిని అమలు చేస్తామని అత్యంత కీలక ప్రకటన చేశారు. ముంబైలో 'సేవా సంకల్ప అభియాన్' సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు.తాము అనేక రాష్ట్రాల్లో ఉమ్మడి పౌరస్మృతిని ప్రవేశపెట్టామని, 2029 నాటికి ఎన్డీయే అధికారంలో వున్న మొత్తం 21 రాష్ట్రాల్లో యూసీసీని కూడా అమలు చేస్తామన్న నమ్మకం తమకు వుందన్నారు. ఉమ్మడి పౌర స్మృతి అమలుపై కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి ఎన్డీఏ పాలిత 21 రాష్ట్రాల్లో యూసీసీని అమలు చేయాలన్న లక్ష్యాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. బీజేపీ చిరకాల రాజకీయ అజెండాల్లో ఒకటైన యూసీసీని ఈసారి కేంద్ర చట్టం ద్వారా కాకుండా.. రాష్ట్రాల మార్గంలో ముందుకు తీసుకెళ్లే వ్యూహాన్ని ఎంచుకుంది.యూసీసీపై బీజేపీ చాలా కాలంగా తన వైఖరిని స్పష్టం చేస్తూ వస్తోంది. దేశంలోని పౌరులందరికీ ఒకే విధమైన పౌర చట్టం ఉండాలన్నది ఆ పార్టీ వాదన. అయితే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్లమెంట్ ద్వారా ఒకేసారి జాతీయ స్థాయి చట్టం తీసుకురావడం కంటే.. రాష్ట్రాల శాసనసభల ద్వారా యూసీసీని విస్తరించడం వ్యూహాత్మక నిర్ణయంగా కనిపిస్తోంది.యూసీసీ పరిధిలోకి వచ్చే వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత, కుటుంబ చట్టాలకు సంబంధించిన అంశాలు రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా లో ఉన్నాయి. ఈ అంశాలపై కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చట్టాలు చేసే అవకాశం ఉంది. ఈ రాజ్యాంగ వెసులుబాటును ఉపయోగించుకుని రాష్ట్రాల వారీగా యూసీసీ అమలు చేయాలని బీజేపీ భావిస్తోంది.రాష్ట్రాల స్థాయిలో చట్టాలు తీసుకురావడం వల్ల ఆయా ప్రాంతాల సామాజిక పరిస్థితులు, సంప్రదాయాలు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుందని బీజేపీ భావిస్తోంది. భవిష్యత్‌లో ఈ రాష్ట్రాల నమూనాలు జాతీయ స్థాయి యూసీసీకి పునాదిగా మారే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుతం, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్ మరియు ఉత్తరప్రదేశ్‌లతో సహా 19 రాష్ట్రాలు మరియు రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలో ఉంది. ఉత్తరాఖండ్, గుజరాత్ మరియు అస్సాం రాష్ట్రాలు ఇప్పటికే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయగా, మధ్యప్రదేశ్ దీనికి సంబంధించిన ముసాయిదాను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది.అయితే.. కొన్ని రాష్ట్రాల్లో కూటమిగా బీజేపీ అధికారంలో వుంది. ఉదాహరణకు ఏపీని తీసుకుందాం. ఇక్కడ తెలుగుదేశం, జనసేనతో కలిసి కూటమిగా బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. శంలో తొలిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రం యూసీసీ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. 2025 జనవరి నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టం వివాహం, విడాకులు, వారసత్వం, ఆస్తి హక్కులు, లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌ల వంటి అంశాలను పరిధిలోకి తీసుకుంది.తర్వాత గుజరాత్, అసోం, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు యూసీసీ బిల్లులను ఆమోదించాయి. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు కూడా ఈ దిశగా కసరత్తు ప్రారంభించాయి.ప్రస్తుతం రాష్ట్రాల యూసీసీ చట్టాల్లో ప్రధానంగా వివాహాల తప్పనిసరి నమోదు, విడాకుల నిబంధనలు, వారసత్వ హక్కులు, లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌ల నమోదు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు బహుభార్యత్వంపై నిబంధనలు, కుటుంబ చట్టాల్లో మార్పులను కూడా ప్రతిపాదిస్తున్నాయి. అయితే అన్ని రాష్ట్రాల్లో యూసీసీ చట్టాలు ఒకే విధంగా ఉండటం లేదు. ఆయా రాష్ట్రాల సామాజిక, సాంస్కృతిక పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల్లో తేడాలు ఉన్నాయి.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 దేశవ్యాప్తంగా పౌరులందరికీ ఒకే విధమైన పౌర చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని సూచిస్తుంది. అయితే ఇది ఆదేశిక సూత్రాల్లో భాగం మాత్రమే కావడంతో నేరుగా అమలు చేయాల్సిన ప్రాథమిక హక్కు కాదు.అలాగే బిహార్ లో కూడా. అయితే. ప్రాంతీయ పార్టీలు లౌకికత్వం అన్న ఎజెండాతో ముందుకు సాగుతున్నాయి. ప్పటివరకు తాము ఉమ్మడి పౌర స్మృతిపై ఎలాంటి చర్చ జరపలేదని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. అవసరమైనప్పుడు దానిని పరిశీలిస్తామని ఆయన వివరించారు. మరోవైపు జనతా దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా స్పందిస్తూ.. యూసీసీ అమలుకు ముందు అమిత్ షాను కలిసి చర్చిస్తానని పేర్కొన్నారు. ఆ పార్టీ చీఫ్ నితీశ్ కుమార్ గతంలో ఉమ్మడి పౌర స్మృతి విధానానికి మద్దతిచ్చారు. అయితే అన్ని వర్గాలతో చర్చించాకే దాన్ని అమలు చేయాలని చెప్పారు. అలాగే లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వివిధ వర్గాల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, సమగ్ర చర్చలు జరిపాకే యూసీసీపై తమ వైఖరిని వెల్లడిస్తామని తెలిపారు.మరో వైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సవాల్ విసిరారు. 2029 నాటికి ఎన్డీయే పాలిత ప్రాంతాల్లో ఉమ్మడి పౌర స్మృతిని (యూసీసీ) అమలు చేస్తామని అమిత్ షా చేసిన ప్రకటనపై ఓవైసీ తీవ్రంగా స్పందించారు. "మీకు ధైర్యం ఉంటే, ముందుగా గోవాలో యూసీసీని అమలు చేయండి" అని ఆయన వ్యాఖ్యానించారు.భారతదేశం వంటి విభిన్న సంస్కృతులు, విలక్షణ సంప్రదాయాలు కలిగిన దేశంలో అందరికీ ఒకే రకమైన చట్టాన్ని రుద్దడం సాధ్యం కాదని ఓవైసీ అభిప్రాయపడ్డారు. యూసీసీని తీసుకురావడం వల్ల రాజ్యాంగం గిరిజనులు, మైనారిటీలు, ఇతర సామాజిక వర్గాలకు కల్పించిన హక్కులకు, రక్షణకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి సున్నితమైన అంశాలను తెరపైకి తెస్తోందని ఓవైసీ ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గోవాలో ఇప్పటికే కాథలిక్కులు, ఇతర వర్గాలకు వ్యక్తిగత చట్టాల్లో మినహాయింపులు ఉన్నాయని గుర్తు చేసిన ఆయన, ఆ మినహాయింపులను తొలగించకుండా దేశవ్యాప్తంగా యూసీసీని ఎలా అమలు చేస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు.యూసీసీ విషయంలో బీజేపీకి ఆ పార్టీలు కలిసొస్తాయా? లేదా.. మెలిక పెడతాయా? అన్నది చూడాలి.

# సంగారెడ్డిలో గణేశ్ నిమజ్జనం వేళ ఆరుగురు విద్యార్థుల మృతి.. సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

**సంగారెడ్డి జిల్లాలో గణేశ్ నిమజ్జనంలో ఘోర విషాదం**

**చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు దుర్మరణం**

**మృతులంతా శిరీష అనాథాశ్రమానికి చెందినవారే**

**మృతదేహాలను పరిశీలించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సంతాపం**

**పటాన్‌చెరులో అలుముకున్న విషాద ఛాయలు**



వినాయక నిమజ్జన వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని పెదకంజర్ల గ్రామ శివారులో ఉన్న నేరేడు చెరువులో మునిగి ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం ఒక్కసారిగా విషాదమయమైంది. మృతులంతా శిరీష అనాథాశ్రమానికి చెందిన విద్యార్థులుగా గుర్తించారు.

శిరీష అనాథాశ్రమానికి చెందిన విద్యార్థులు గణేశ్ విగ్రహ నిమజ్జనం కోసం నేరేడు చెరువు వద్దకు వెళ్లారు. నిమజ్జనం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వారు ఒకరి తర్వాత ఒకరు నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పటాన్‌చెరు పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సహాయంతో గాలించి విద్యార్థుల మృతదేహాలను వెలికితీశారు.

మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అనాథాశ్రమ నిర్వాహకులను పరామర్శించిన ఆయన, ఈ ఘటనపై తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతులను నర్సింహ రాజు, సుమంత్ (డిప్లొమా), గణేశ్ (డిప్లొమా), ఉదయ్ కిరణ్ (డిప్లొమా), శ్యామ్ కుమార్ (డిప్లొమా), సిద్ధార్థ (10వ తరగతి)గా గుర్తించారు. ఈ హృదయవిదారక ఘటనతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, పెద్దకంజర్ల గ్రామంలో వినాయక నిమజ్జనానికి వెళ్లిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# తెలంగాణలో స్కూళ్లకు దసరా సెలవులు ఎప్పట్నించి అంటే...!

**తెలంగాణలో పాఠశాలలకు SA-1 పరీక్షల షెడ్యూల్ విడుదల**

**అక్టోబర్ 1 నుంచి 9 వరకు సమ్మేటివ్-1 పరీక్షలు**

**అక్టోబర్ 10 నుంచి 22 వరకు దసరా సెలవులు**

**వివిధ తరగతులకు వేర్వేరు సమయాల్లో పరీక్షల నిర్వహణ**

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు విద్యార్థులకు ముఖ్యమైన అప్‌డేట్. రాష్ట్రంలో 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 (సా-1) పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవులను విద్యాశాఖ వెల్లడించింది. దీని ప్రకారం, అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సా-1 పరీక్షలు జరగనున్నాయి. అనంతరం అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. పరీక్షల నిర్వహణలో సౌలభ్యం కోసం తరగతుల వారీగా వేర్వేరు సమయాలను కేటాయించారు.

పరీక్షల సమయాల వివరాలు ఇలా ఉన్నాయి:

1 నుంచి 5వ తరగతి వరకు: విద్యార్థులకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు

6, 8వ తరగతులకు: ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు

7వ తరగతికి మధ్యాహ్నం 1:15 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు

9వ తరగతికి మధ్యాహ్నం 1:15 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు

10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

కాగా, తరగతుల వారీగా ఆయా సబ్జెక్టుల పరీక్ష తేదీలతో కూడిన పూర్తి స్థాయి కూడిన టైమ్ టేబుల్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యాశాఖ సూచించింది.

# ఇందిరమ్మ ఇండ్లు పథకం

## నాలుగు నియోజకవర్గాలకు పాత దరఖాస్తుల బదిలీకి అవకాశం

### హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ శ్రీ విపి గౌతమ్

హైదరాబాద్, సెప్టెంబర్ 16, 2026:తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పాదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు.

గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు:

1. ఎల్‌బీ నగర్,
2. గోషామహల్
3. ముషీరాబాద్
4. చాంద్రాయణగుట్ట

అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని శ్రీ వి.పి. గౌతమ్ సూచించారు:

దరఖాస్తు బదిలీ/స్థితి పరిశీలన లింక్: https://tghb.telangana.gov.in/cure-status

అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ చేయబడుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ మరియు నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించవద్దని శ్రీ వి.పి. గౌతమ్ కోరారు. అధికారిక సమాచారం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే తెలియజేయబడుతుందని పేర్కొన్నారు.

మరిన్ని వివరాలకు https://tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను సంప్రదించవచ్చు.

### అర్ధ నగ్న ప్రదర్శన చేసి, సభాపతిని దూషించారు

### శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ కొంతమందిని చరిత్ర ఎప్పుడూ క్షమించదు గతంలో జరిగిన తప్పులపై సభలో చర్చ జరుగుతుందనే ప్రధాన ప్రతిపక్షం కుట్ర చేసింది ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన అంశాలు చర్చకు రావొద్దని, ఫీజు రీయింబర్స్ మెంట్, కరువుపై, కొంతమంది చేసిన క్షుద్ర పూజలు చర్చలు వస్తాయని సభ మొదటి రోజే కుట్ర పూరితంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం అయన శాసనసభలో మాట్లాడుతూ మా ప్రభుత్వానికి ప్రతీ ఆడబిడ్డ సమానమే. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడాలనేదే మా ప్రభుత్వ సంకల్పం.కోటిమందిఆడబిడ్డలనుకోటీశ్వరులనుచేయాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సభాపతిని గౌరవించడం సభ్యుల సంప్రదాయం. సభలో ప్రతీ సభ్యుడి హక్కులను కాపాడేది సభాపతి. గత ప్రభుత్వమే సభ నిర్వహణపై కొన్ని నిబంధనలు రూపొందించిందని అన్నారు.

### ఐబొమ్మ రవి

### నాంపల్లి కోర్టు లో పిటిషన్

హైదరాబాద్ సినిమా పైరసీ కేసులో నిందితుడు ఐబొమ్మ రవి తన అకౌంట్లు ద్వారా ఫ్రీజ్ చేసిన 3 కోట్లు ను అన్ ఫ్రీజ్ ( బీనిటతీవవళివ)చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసాడు. ఆర్థిక ఇబ్బందుల వలన కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నానని అమౌంట్ అన్ ఫ్రీజ్ వ చేయాలని కోరాడు. ఐబొమ్మ రవి పైరసీ కేసులో అరెస్ట్ అయి బెయిల్ పై బయటకి వచ్చిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా బ్యాంక్ ఖాతాలు, ప్రాపర్టీ డిపాజిట్లు పోలీసులే ఫ్రీజ్ చేసారు. ఖాతాలు ఫ్రీజ్ కావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. కుటుంబ జీవనం సాగించేందుకు ఖాతాలు జప్తు నుంచి విడుదల చేయాలని పిటిషన్ లో పేర్కొన్నాడు.

# 8 కోట్లతో భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించిన: మంత్రి పొన్నం ప్రభాకర్







కరీంనగర్ పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ. 8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు. విద్యే పిల్లలకు గొప్ప ఆస్తిఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గతంలో విద్యార్థుల ఎదుగుదలకు భూములు, నిధులు వంటి ఆస్తులు ఉండేవని, ఇప్పుడు పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన సిప్ సర్వేలో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలను పరిశీలించినప్పుడు ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచుతున్నామని, ఇప్పుడు విద్యార్థులకు ఉదయమే నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆకలితో చదువుకు ఆటంకం ఉండొద్దు:ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేడని మంత్రి అన్నారు. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు, ముఖ్యంగా ఉదయమే ఉపాధి కోసం వెళ్లే తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం ఆర్థికంగా, సమయపరంగా ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు వంట, ఆహార నిర్వహణ బాధ్యతల నుంచి విముక్తి పొంది బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కరీంనగర్‌లో 49,025 మందికి అల్పాహారం:కరీంనగర్‌లో సుమారు రూ. 8 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌కు రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుతాయని చెప్పారు. మొత్తం 49,025 మంది విద్యార్థులు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతారని వివరించారు. కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారా అల్పాహారం అందుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా హుస్నాబాద్‌లో 16,544 మంది, మానకొండూర్‌లో 8,645 మంది, చొప్పదండిలో 7,481 మంది, కరీంనగర్‌లో 16,355 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని చెప్పారు. రాష్ట్రంలో ఇది ఆరవ కమ్యూనిటీ కిచెన్ అని మంత్రి తెలిపారు. ఇక్కడి నుంచి 17 మండలాల్లో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ జరుగుతుందని చెప్పారు. అధునాతన యంత్రాలతో ఆహార తయారీ:కిచెన్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ, దోశ, పూరీ, బోండా, సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. పాత్రలు శుభ్రం చేసే మిషన్లు, పాల కేంద్రం, ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్, కూరగాయలు కట్ చేసే మిషన్లు, కూరగాయలు కడిగే మిషన్లు, చట్నీ పౌడర్ తయారీ మిషన్లు కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. వాటి పనితీరును స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామిజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కవులు, కళాకారుల పుట్టిల్లు కరీంనగర్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ దేశంలో ఎక్కడా లేనంత మంది కవులు, కళాకారులు కరీంనగర్ సొంతంమధుపాలీస్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ బుక్ అద్భుతంవిద్యా సంస్థలకు, యువతకు ఎంతో ఉపయోగపడే పుస్తకం. మోదీజీ చరిత్రను పుస్తక రూపంలో తెలుగు వారికి అందించండి

కవులు, కళాకారుల పుట్టిల్లు కరీంనగర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాను దేశమంతా పర్యటిస్తున్నానని, అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాని చెప్పిన బండి సంజయ్ కరీంనగర్ లో ఉన్నంత మంది కవులు, కళాకారులు మరే జిల్లాలోనూ లేరని చెప్పారు. సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కవులు, కళాకారులు పుట్టిల్లు కరీంనగర్ నుండి తాను ఎంపీగా, మంత్రిగా కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈరోజు కరీంనగర్ లోని మంకమ్మ తోట సాయి మానేరు స్కూల్ లో కవి, రచయిత, ఎస్సారార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, లయన్ కెప్టెన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమకాలీన అంశాలపై రాసిన ఆర్టికల్స్ తో రూపొందించిన పుస్తకాన్ని మధుపాలీస్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మానేరు స్కూల్స్ అధినేత అనంత రెడ్డి, టీబీఎస్ఎస్ అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే..నేను దేశమంతా తిరుగుతున్నాను. అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. కానీ దేశంలో ఎక్కడా లేనంత మంది కళాకారులు కరీంనగర్ లో వున్నారు. వీరంతా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు. అందులో డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఒకరు. ఇక్కడ నేను ఎంపీగా, మంత్రిగా ఉండటం నా అదృష్టం. మధుపాలీస్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ పేరుతో లయన్ కెప్టెన్, ఎస్సారార్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రాసిన ఆర్టికల్స్ ను ఈ విధంగా పుస్తక రూపంలో తీసుకురావడం, నా చేతుల మీదుగా ఆ పుస్తకాన్ని రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే..ఈ 400 పేజీల పుస్తకం విద్యా సంస్థలకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఎంతో ఉపయోగపడుతుంది. కాలేజీ ప్రిన్సిపాల్ గా రిటైర్డ్ అయి విశ్రాంతి తీసుకోవాల్సిన మధుసూదన్ రెడ్డి అవిశ్రాంతంగా ఇలాంటి ఆర్టికల్స్ రాస్తూ సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. రేపు ప్రధానమంత్రి మోదీ జన్మదినం. ఒకనాడు విదేశాలకు వెళతానంటే వీసా కూడా నిరాకరించిన దేశాలు సైతం నేడు మోదీ సేవలను చూసి రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతున్నాయి. ఆయన సాష్టాంగ పడుతున్నయి. మోదీ సేవను చూసి సగటు భారతీయుడు సైతం నేను ఇండియన్ అని గల్లా ఎగిరేసేలా పని చేస్తున్నారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన మోదీ గురించి ఎన్నో విషయాలున్నాయని, వాటిని పుస్తక రూపంలో తెలుగు వాళ్లకు అందించాల్సిన అవసరం ఉంది. ధుసూదన్ రెడ్డిని కలవడం అంటే చరిత్రను తరచి చూడటమే. ఇలాంటి పుస్తకాన్ని ఆయన మాత్రమే రాయగలరు.

# ఉక్కుమనిషి సర్దార్ పటేల్ సంకల్పమే లేకుంటే నేడు భారత దేశంలో తెలంగాణ ఉండేదా?

**నిజాం నవాబు మెడలు వంచి సరెండర్ చేయించిన ఘనత సర్దార్ పటేల్ దే!**

**చరిత్ర పునాదులపైనే ఉజ్వల భవిష్యత్తు**

**- భావితరాలకు పోరాట వీరుల త్యాగాలు తెలియాలి.**

**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఫొటో ఎగ్జిబిషన్ లో విద్యార్థులతో ముచ్చటించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు.**

భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి పేర్లు వింటే యువతరం నరనరాల్లో దేశభక్తి ఉప్పొంగుతుంది.. అదే స్థాయిలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ త్యాగాన్ని, ధైర్యాన్ని కూడా భావితరాలు స్మరించుకోవాలి. నాడు పటేల్ చూపిన తెగువే లేకపోతే నేడు తెలంగాణ భారత యూనియన్‌లో ఉండేది కాదని బీజేపీ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన చారిత్రక ఫొటో ఎగ్జిబిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులతో కలిసి ప్రదర్శనను వీక్షించిన ఆయన, నిజాం నిరంకుశ పాలనపై సాగిన వీరోచిత పోరాట ఘట్టాలను స్వయంగా పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా.. రాంచందర్ రావు మాట్లాడుతూ.. దేశమంతటికీ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాద్ సంస్థానానికి మాత్రం దాదాపు పదమూడు నెలల తర్వాత 1948 సెప్టెంబరు 17న స్వేచ్ఛ లభించిందని గుర్తుచేశారు. భారతదేశంలో కలవబోనంటూ మొండికేసిన నిజాం నవాబు దురహంకారాన్ని సర్దార్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో తుత్తునియలు చేసి, నిజాంను పటేల్ ముందు మోకరిల్లేలా చేశారని అన్నారు. ఆ చారిత్రక లొంగుబాటు దృశ్యాలను ఈ ఎగ్జిబిషన్ కళ్లకు కడుతోందని పేర్కొన్నారు. నిజాం అణచివేతకు వ్యతిరేకంగా కొమురం భీం, రాంజీ గోండు, వందేమాతరం రామచంద్రరావు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వంటి ఎందరో యోధులు పోరాటం కొనసాగించారని కొనియాడారు. నాడు పోరాట యోధులను కదనరంగంలో నడిపించిన మహత్తర మంత్రం 'వందేమాతరం' అని, ఆ గీతాన్ని నేటి బాలలంతా సంపూర్ణంగా నేర్చుకుని, గర్వంగా ఆలపించాలని పిలుపునిచ్చారు. మన భవిష్యత్తు చరిత్ర పునాదులపైనే నిలబడుతుందని, అందుకే తెలంగాణలో ఆగస్టు 15, సెప్టెంబరు 17 తేదీల్లో రెండుసార్లు గర్వంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. అలాగే, రేపు (సెప్టెంబరు 17న) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, దేశాన్ని 'వికసిత్ భారత్' వైపు నడిపించే సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు.

# 28 న , సిరిసిల్లలో " ముదిరాజ్ ఆత్మగౌరవ సింహగర్జన

## "విజయవంతం చేయాలని జిల్లా ముదిరాజ్ సంఘం పిలుపు.

రాజన్న సిరిసిల్ల ఈ నెల 28 న , సిరిసిల్లలో ముదిరాజ్ ల ఆత్మగౌరవ సింహగర్జన మహా ధర్నా ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము పిలుపునిచ్చారు ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ లోకి మార్చాలని జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము. బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ముదిరాజు సంఘ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ ముదిరాజుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఈ నెల 28న సిరిసిల్లలో నిర్వహించనున్న ఆత్మగౌరవ సింహగర్జన మహాధర్నాను ముదిరాజ్ లు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజులను ప్రస్తుత బీసీ–డీ నుంచి బీసీ–ఏ లోకి మార్చాలని, కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ముదిరాజుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ముదిరాజుల బతుకులు చిరకాల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదన్నారు. తమ సమస్యలపై ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావడానికే సిరిసిల్లలో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడా కోరుతున్నట్లు వెల్లడించారు. ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వేములవాడలో 5 ఎకరాల స్థలం కేటాయించి ముదిరాజ్ సత్రం ఏర్పాటు చేయాలని, 50 ఏళ్లు నిండిన ముదిరాజులకు పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల చిరకాల వాంఛలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, డైరెక్టర్ కూనవేణి పరశు రాములు, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరశ హనుమాండ్లు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు వంకాయల కార్తిక్, ప్రతాప్, తిరుపతి, దేవరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గిరిజన సంఘం (ఉు)రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**బానోత్ సీతారాం నాయక్ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు**

**గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్**

మహబూబాద్ , సెప్టెంబర్ 16, ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో సంతోష్‌నగర్‌లో జరగనున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్. మహబూబాబాద్ కోర్టు ఎదురుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బానోత్ వెంకన్న మాట్లాడుతూ గిరిజన హక్కుల సాధన కోసం తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభలు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. ఈ నెల 27న ఠాను నాయక్ నగారా ఉత్సవాలతో రాష్ట్ర మహాసభలు ప్రారంభమవుతాయని, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండో రోజు రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను మహాసభలు రూపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే సాంస్కృతిక సంబరాలు, బహిరంగ సభకు గిరిజనులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు మహాసభలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోత్ సీతారాం నాయక్,మాలోత్ కిషన్ నాయక్, బానోత్ ప్రకాష్ నాయక్, అజ్మీర చందు. భీమా నాయక్, మాలోత్ జగన్. బానోత్ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు విద్యా సంస్థలపై యాక్షన్ షురూ

గుంటూరు, సెప్టెంబర్ 16,ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులను పావులుగా వాడుకుంటూ ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నిస్తున్న కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పి, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన సంస్థలు రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను రోడ్లపైకి ఎక్కించి ఆందోళనలు, నిరసనలు చేయిస్తుండటంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడుతున్న నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పోటీ పరీక్షల అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికే తెచ్చిన ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026 , జీవో నెంబర్ 9 మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రతి ప్రైవేటు కోచింగ్ సెంటర్ నడుచుకోవాల్సి ఉంటుంది. అయితే, నిబంధనలను బేఖాతరు చేస్తూ కొన్ని సంస్థల యజమానులు తెరవెనుక రాజకీయ వ్యవహారాలు నడుపుతున్నట్లు నిఘా వర్గాల పరిశీలనలో తేలింది. సంస్థలలో చేరిన అభ్యర్థులపై మానసిక ఒత్తిడి తెచ్చి, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేలా ప్రేరేపిస్తున్నారని సీఎం దృష్టికి వచ్చింది.కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా ఆందోళనలకు పురిగొల్పుతున్నారని ప్రభుత్వం తేల్చింది. కెరీర్ నిర్మించుకోవాల్సిన అమూల్యమైన సమయంలో విద్యార్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనల్లో భాగస్వాములను చేయడం తీవ్రమైన నేరమని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలను ఉల్లంఘించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే సంస్థల గుర్తింపు రద్దు చేయడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.విద్యార్థులు, నిరుద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అయితే ప్రైవేటు కోచింగ్ సెంటర్ల ముసుగులో రాజకీయ కుట్రలు పన్నుతూ వ్యవస్థలను అస్థిరపరచాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది. నిబంధనల పరిధిలోనే సంస్థలు కార్యకలాపాలు సాగించాలని, విద్యా వాతావరణాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించింది.

# లోకల్ ఎన్నికల కోసం రిజర్వేషన్ వివాదం

తిరుపతి, సెప్టెంబర్ 16, జీవో జారీ చేసినా ఏపీలో లోకల్ బాడీ ఎన్నికలు జరగవు.. బీసీలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లను కోర్టు కొట్టేస్తుంది, ఆ తర్వాత నెపాన్ని న్యాయస్థానాలపైకి నెట్టి ప్రభుత్వం నాటకాడుతుంది అని వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపణలు గుప్పిస్తున్నారు.

మరోవైపు, ఎన్ని న్యాయపరమైన అడ్డంకులు వచ్చినా బీసీలకు 34 శాతం కోటా అమలు చేసి తీరుతాం అని టీడీపీ నాయకత్వం స్పష్టం చేస్తూ 'జయహో బీసీ' సభల ద్వారా తమ బీసీ ఓటు బ్యాంక్‌ను పటిష్టం చేసుకునే పనిలో పడింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ వివాదం ఏమిటి? చంద్రబాబు సవాలు వెనుక ఉన్న రాజకీయ వ్యూహమేంటి? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం జీవోలు విడుదల చేసింది. అయితే, సుప్రీంకోర్టు గతంలో పలు తీర్పుల్లో.. ఎస్సీ, ఎస్టీ, బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్ల మొత్తం శాతాన్ని 50 శాతం పరిమితి దాటకూడదని స్పష్టమైన గీత గీసింది. ప్రస్తుతం ఏపీలో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 6% రిజర్వేషన్లు ఉన్నందున, బీసీలకు 34% ఇస్తే మొత్తం రిజర్వేషన్లు 55% నుండి 61% వరకు చేరుకుంటాయి. 2019లో కూడా అప్పటి ప్రభుత్వం 34% ఇస్తే హైకోర్టు , సుప్రీంకోర్టులు దాన్ని కొట్టివేశాయి. దీనివల్ల రిజర్వేషన్లు 50% దాటితే న్యాయపరంగా మళ్లీ చిక్కులు వస్తాయన్నది జగన్ వాదనకు ప్రాతిపదిక.చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞుడైన నాయకుడు. కోర్టు తీర్పుల పరిమితి ఆయనకు తెలియనిది కాదు. అయినా 34% జీవో ఇవ్వడం వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తామని కూటమి హామీ ఇచ్చింది. ప్రభుత్వం తమ వైపు నుంచి 34% అమలుకు సిద్ధపడింది అన్న సందేశాన్ని ప్రజలకు ఇవ్వడం.

ఒకవేళ కోర్టు దీనిని అడ్డుకుంటే, మేము ఇవ్వాలనుకున్నాం కానీ న్యాయస్థానాల పరిమితుల వల్ల కుదరలేదు అని చెప్పి బీసీల్లో సానుభూతి సాధించడం. సీలు టీడీపీకి సాంప్రదాయ వెన్నెముక. జీవో ఇవ్వడం, సభలు నిర్వహించడం ద్వారా తమ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని బలంగా స్థాపించడంవైఎస్ జగన్ విమర్శలు కేవలం న్యాయ సూత్రాల గురించే కావు. దాని వెనుక స్పష్టమైన ప్రతిపక్ష వ్యూహం దాగి ఉంది. 2019-2024 మధ్య వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం 50% పరిమితికి లోబడి బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి ఎన్నికలు నిర్వహించింది. అప్పట్లో టీడీపీ దీనిని బీసీల నోళ్లు కొట్టారు అని విమర్శించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 34% జీవో ఇస్తే, తాము గతంలో చేసింది కోర్టు నిబంధనల కోసమేనని నిరూపించుకోవాల్సిన అవసరం జగన్‌కు వచ్చింది. అలాగే, రిజర్వేషన్ల వివాదం వల్ల ఎన్నికలు ఆలస్యమైతే, కూటమి ప్రభుత్వం ఎన్నికల నుంచి పారిపోతోందని ప్రజల్లోకి తీసుకెళ్లాలనేది వైఎస్ఆర్‌సీపీ ఆలోచన.న్యాయ కోణం నుంచి చూస్తే, ఎంపిక చేసిన ప్రాతిపదికన ఎంపిరికల్ డేటా అంటే సామాజిక, ఆర్థిక సర్వే డేటా ఆధారంగా బీసీల వెనుకబాటుతనాన్ని నిరూపిస్తే తప్ప 50% సీలింగ్ దాటడం సాధ్యం కాదు. ఈ విషయంపై ఏపీ హైకోర్టు కూడా ప్రభుత్వం వైపు నుంచి ఆధారాలను, ఎంపిరికల్ డేటాను కోరింది. ప్రత్యేక కమిషన్ల నివేదికలు లేకుండా జీవో ఆధారంగా 50% మించి రిజర్వేషన్లు ఇస్తే, గతం తరహాలోనే న్యాయస్థానాలు దానిని నిలిపివేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఏపీ స్థానిక పోరులో బీసీ రిజర్వేషన్ల అంశం చట్టపరమైన సవాలు కంటే రాజకీయ అస్త్రంగా ఎక్కువ ఉపయోగపడుతోంది.

34% కోటాను దక్కించుకోవడం ద్వారా బీసీల గుండెల్లో చెరగని ముద్ర వేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంటే.. ఇది సాధ్యం కాని రాజకీయ గిమ్మిక్ అని తేల్చిచెప్పడం ద్వారా టీడీపీ-బీజేపీ-జనసేనల ఇమేజ్‌ను దెబ్బతీయాలని వైఎస్ఆర్‌సీపీ చూస్తోంది. అంతిమంగా, కోర్టు ఇచ్చే తీర్పు స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను నిర్ణయించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో బీసీ ఓటు బ్యాంక్ ఎటువైపు మొగ్గుతుందో స్పష్టం చేయనుంది.

# కాంగ్రెస్ కు లైఫ్ వచ్చేనా

విజయవాడ సెప్టెంబర్ 16,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో మరోసారి అధిష్ఠానం ఇన్‌ఛార్జ్ ల మార్పు ప్రక్రియను పూర్తి చేసింది. శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల నడుమ, మాణిక్యం ఠాగూర్ స్థానంలో కర్ణాటకకు చెందిన సీనియర్ నేత పీసీ మోహన్‌ను ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఏఐసీసీ నియమించింది. అయితే, 2014 రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ ఘోరంగా పడిపోయిన విషయాన్ని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పునాదులు కదిలిపోయిన చోట కేవలం పర్యవేక్షకులను, ఇన్‌ఛార్జ్‌లను మార్చడం వల్ల పార్టీకి కొత్త ఊపిరి వస్తుందా అంటే.. ప్రయోజనం శూన్యమనే సమాధానమే వస్తోంది. ఏపీ విభజనకు ముందు కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలమైన కోర్ ఓట్ బ్యాంక్ ఉండేది. ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాలు , దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి అభిమానులు కాంగ్రెస్‌కు వెన్నెముకగా నిలిచారు. కానీ, విభజన పర్యవసానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా.. ఆ సాంప్రదాయ ఓటు బ్యాంక్ మొత్తాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలోకి మళ్లించుకుంది. గత పదేళ్లుగా వైఎస్సార్‌సీపీకి అదే ప్రధానమైన బలంగా మారింది. కాంగ్రెస్ పునర్వైభవం సాధించాలంటే ఆ కోల్పోయిన పునాదిని మళ్లీ దక్కించుకోవడం ఒక్కటే మార్గం, కానీ ఆ దిశగా పార్టీ కేంద్ర నాయకత్వం సీరియస్ ప్రయత్నాలు చేయడంలో పూర్తిగా విఫలమవుతోందనే విమర్శలు ఉన్నాయి.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి స్పష్టమైన క్షేత్రస్థాయి వ్యూహం లేకపోవడమే అతిపెద్ద బలహీనత. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు లేదా అసెంబ్లీ వేళల్లో ప్రెస్ మీట్లు పెట్టడం, సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేయడానికే రాష్ట్ర నాయకత్వం పరిమితమవుతోంది. వైఎస్ షర్మిలకు ఏపీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తర్వాత కొంతవరకు మీడియా మైలేజ్, క్యాడర్‌లో కొంత చలనం వచ్చినా.. అది ఓట్ల రూపంలోకి లేదా వైఎస్సార్‌సీపీ కోర్ ఓటు బ్యాంకును ఆకర్షించే స్థాయిలోకి మారలేదు. అసలైన జనాకర్షక నేతలు, క్షేత్రస్థాయిలో బలం ఉన్న స్థానిక నాయకత్వం లేకపోవడం వల్ల పార్టీ విస్తరణ ఆగిపోయింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు, రాష్ట్ర స్థాయిలో వైఎస్సార్‌సీపీకి ఉన్న ఓటు బ్యాంకు స్వరూపం ఒకటే. కానీ ఏపీలో వైఎస్ఆర్‌సీపీని విమర్శించే క్రమంలో కాంగ్రెస్ పార్టీ టీడీపీ-బీజేపీ-జనసేన కూటమికి అనుకూలంగా ఉందనే భావన సాధారణ ప్రజల్లోకి వెళ్తోంది. ప్రత్యేకించి బీజేపీతో టీడీపీ పొత్తులో ఉన్న తరుణంలో, బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్‌కు మంచి అవకాశం ఉన్నప్పటికీ, కూటమి వైఫల్యాలపై ధ్వజమెత్తడంలో కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా ఉండటం లేదనే విమర్శ ఉంది. ఈ వ్యూహాత్మక అయోమయం వల్ల మైనారిటీ, దళిత వర్గాలు కాంగ్రెస్ వైపు చూడటానికి వెనుకాడుతున్నాయి.కర్ణాటకకు చెందిన పీసీ మోహన్ నాయకత్వంలోనైనా ఏపీ కాంగ్రెస్ రూట్ మ్యాప్ మారుతుందా అన్నది ఇప్పుడు సవాలు. కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయం, అక్కడ అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల మోడల్‌ను ఏపీ ప్రజల్లోకి తీసుకెళ్లడం మోహన్‌కు కొంతవరకు కలిసివచ్చే అంశం. అయితే, కేవలం విజయవాడ లేదా అమరావతిలోని పార్టీ కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహించడానికే ప్రాధాన్యత ఇస్తే ఎలాంటి ఫలితం ఉండదు. బూత్ స్థాయి నుంచి కమిటీలను పునర్నిర్మించడం, కూటమి ప్రభుత్వం , ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ రెండింటికీ సమదూరం పాటిస్తూ సొంత అజెండాతో ప్రజల్లోకి వెళ్లడం తక్షణ అవసరం. రూట్ లెవల్‌లో నాయకత్వాన్ని తయారు చేయకుండా, డివైడ్ అయిన సాంప్రదాయ ఓటు బ్యాంకును ఆకట్టుకునేలా స్పష్టమైన ఆర్థిక-సామాజిక విధాన ప్రకటనలు చేయకుండా.. ఇన్‌ఛార్జ్‌లను ఎంతమందిని మార్చినా ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మిగిలిపోతుంది. కొత్తగా వచ్చిన పీసీ మోహన్ అయినా కేవలం ఢిల్లీ మార్గదర్శకాలను అమలు చేసే ప్రతినిధిగా మిగలకుండా, ఏపీ కాంగ్రెస్‌కు కొత్త శ్వాస ఊదేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# ఆరోపణలు... ప్రత్యారోపణలు
# డీఎస్సీకి కథ ముగింపు ఎప్పుడు

విజయవాడ సెప్టెంబర్ 16, ఏపీ ప్రభుత్వం ఎంత ఓపికగా, పారదర్శకంగా వివరణలిస్తున్న కొద్దీ.. వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి వర్గం ఉద్దేశపూర్వకంగానే నిరాధార ఆరోపణల రాళ్లు విసురుతోంది. ప్రభుత్వం ఇస్తున్న ప్రతి సమాచారానికి వాస్తవాలతో కూడిన రివర్స్ కౌంటర్లు వస్తున్నాయని, తాము లేవనెత్తుతున్న అంశాలన్నీ గాల్లో దీపాలేనని ఆ పార్టీ నాయకులకు కూడా బాగా తెలుసు. అయినప్పటికీ ప్రజల్లో ఏదో ఒక అభూతకల్పనను నిరంతరం సజీవంగా ఉంచాలనే దుర్బుద్ధితో జగన్ రెడ్డి అండ్ కో ఈ తప్పుడు ప్రచారాలను నిరంతరం కొనసాగిస్తూనే ఉంది. కేవలం తమ అబద్ధాలను పదే పదే ప్రచారం చేసుకుంటూ కాలం వెళ్లదీయడమే లక్ష్యం.ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే తాము ఆడే డ్రామాలే నిజమని జనం నమ్ముతారనే భయంతో, ప్రభుత్వం ప్రతి చిన్న అంశానికీ ఆధారాలతో సహా వివరంగా సమాధానమిస్తోంది. అయితే దీన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్న వైసీపీ, అదే అలుసుగా తీసుకుని ప్రతి దానిని డీఎస్సీ స్కాం అంటూ ప్రజల మైండ్‌లో రుద్దడానికి సర్వశక్తులూ ఒడ్డుతోంది. ప్రజా సమస్యలపై సద్విమర్శలు చేయడం మానేసి, కేవలం నిరుద్యోగుల ఆశలతో ఆడుకునేలా నిత్యం ఏదో ఒక వివాదాన్ని రగిలించడమే ఏకైక అజెండాగా మార్చుకుంది.ఈ కుట్రపూరిత ప్రచారంలో భాగంగా మొదట పేపర్ లీక్ అంటూ నానా హంగామా సృష్టించారు; కానీ అది ఎక్కడా నిలవకపోవడంతో వెంటనే యూటర్న్ తీసుకుని ఒకే కులానికి చెందినవారికి ఉద్యోగాలొచ్చాయంటూ' విషం చిమ్మారు. ఆ విమర్శ కూడా పటాపంచలు కావడంతో, ఇప్పుడు ఏకంగా స్పోర్ట్స్ కోటా అంశాన్ని పట్టుకుని వేలాడుతున్నారు. అసలు ఖోఖో కూడా ఒక ఆట కింద లెక్కేనా అంటూ జగన్ రెడ్డి స్వయంగా ఎద్దేవా చేయడం, క్రీడాకారుల ప్రతిభను కించపరిచేలా మాట్లాడటం చూస్తుంటే.. వినేవాళ్లు నవాబుల కాలం నాటి ఈ జోకులను ఎందుకు సీరియస్‌గా తీసుకోవాలో అర్థం కాని దుస్థితి ఏర్పడింది. కేవలం తమ రాజకీయ మనుగడ కోసం రాష్ట్రంలోని క్రీడాకారుల భవిష్యత్తును, పారదర్శకంగా భర్తీయవుతున్న ఉపాధ్యాయ నియామకాలను బలిపెట్టడానికి కూడా ఆ పార్టీ వెనుకాడటం లేదు.వైసీపీ ఆడుతున్న ఈ విషపూరిత డ్రామాలు, పన్నే ప్లాన్లకు ప్రభుత్వం ఇకనైనా పూర్తిస్థాయిలో చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. రోజువారీ రాజకీయ మైలేజ్ కోసం చేస్తున్న ఈ ఆరోపణలను ఎక్కడికక్కడ చట్టపరంగా, కఠినంగా నిలువరించాల్సిన అవసరం ఉంది. కేవలం మీడియా చర్చలకు వదిలేయకుండా, కోర్టుల్లో ఏమాత్రం నిలవని, కేవలం బురదజల్లే ఈ నకిలీ డిబేట్లను తక్షణం న్యాయపరమైన చర్యలతో అడ్డుకోవాలి. లేదంటే ఈ అబద్ధాల ప్రచారమే నిజమనే భ్రమను కల్పించడంలో వారు సఫలమయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తన పాలనా దక్షతను, పారదర్శకతను చాటుకుంటూనే.. వ్యవస్థలను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్న ఈ పాత రాజకీయ శైలిని ఉక్కుపాదంతో అణచివేయాలి. నిరుద్యోగుల ఉసురుపోసుకునేలా రోజుకో డ్రామా ఆడుతున్న వైసీపీకి ప్రజాక్షేత్రంలోనూ, చట్టం ముందూ తగిన బుద్ధి చెప్పినప్పుడే ఇలాంటి నిరాధార రాళ్ల క్రీడలకు శాశ్వత బ్రేక్ పడుతుంది.

# అనిల్ కు దౌరమౌతున్న నెల్లూరు

నెల్లూరు, సెప్టెంబర్ 16, నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అడుగులు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని, నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పదవిని దక్కించుకోవడమే లక్ష్యంగా అనిల్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిని ఆకర్షించేందుకు, అధికార కూటమి నేతలతో పాటు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, అనిల్ పడుతున్న ఈ ఆరాటం క్షేత్రస్థాయిలో ఆయనకు రాజకీయ లబ్ధిని చేకూరుస్తుందా అంటే.. సాధ్యం కాదనే సమాధానమే సొంత పార్టీ వర్గాల నుంచే వస్తోంది.జగన్ మోహన్ రెడ్డి నైజం తెలిసిన ఎవరికైనా అనిల్ ఆశలు నెరవేరడం అంత సులువు కాదని అర్థమైపోతుంది. ప్రస్తుతం నెల్లూరు సిటీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్‌గా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. జగన్‌కు అత్యంత విశ్వసనీయుడిగా, ఆర్థికంగా , సామాజికంగా బలంగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డిని పక్కనపెట్టి, గత ఎన్నికల్లో నరసరావుపేటకు వెళ్లి ఓటమిపాలై మళ్లీ నెల్లూరుకు వచ్చిన అనిల్ చేతికి సిటీ బాధ్యతలు అప్పగించే సాహసం జగన్ చేయకపోవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వైసీపీ అధిష్టానం ఆలోచన శైలి ప్రకారం.. ఒకసారి నియోజకవర్గం మారిన తర్వాత లేదా ఓటమిపాలయ్యాక మళ్లీ పాత స్థానానికి పూర్తి స్థాయిలో రీ-ఎంట్రీ ఇవ్వడం దాదాపు అసాధ్యం.మరోవైపు నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీలోని ప్రధాన రెడ్డి సామాజికవర్గ నేతలెవరూ అనిల్ కుమార్ యాదవ్‌ను మళ్లీ జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పనిచ్చేందుకు సిద్ధంగా లేరు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రదర్శించిన ఏకపక్ష వైఖరి, సొంత పార్టీ నేతలతోనే విభేదించిన తీరు ఇంకా వారి మనసుల్లో మెదులుతూనే ఉంది. బిసి కార్డును వాడుకుని మళ్లీ తమ సామాజికవర్గానికి దక్కాల్సిన రాజకీయ అవకాశాలు, పట్టును అనిల్ కొట్టేస్తారనే భయం వారిలో బలంగా ఉంది. అందుకే జిల్లాలోని రెడ్డి సామాజికవర్గ సీనియర్లు అంతా అంతర్గతంగా అనిల్‌కు వ్యతిరేకంగా ఏకమవుతూ, ఆయనకు సిటీ బాధ్యతలు రాకుండా అధిష్టానం వద్ద గట్టిగానే అడ్డుకట్ట వేస్తున్నట్లు సమాచారం.స్థానిక ఎన్నికల హడావుడిని అడ్డం పెట్టుకుని, వేమిరెడ్డి దంపతులపై అనవసరమైన ఆరోపణలు, హడావుడి వ్యాఖ్యలు చేయడం ద్వారా తానే జిల్లాలో వైసీపీ తరఫున ఏకైక పోరాట యోధుడినని ప్రాజెక్ట్ చేసుకోవడానికి అనిల్ ప్రయత్నిస్తున్నారు. అయితే, గతంలో వైసీపీలోనే ఉండి పార్టీకి కొండంత అండగా నిలిచిన వేమిరెడ్డిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం వల్ల అనిల్‌కు పార్టీ శ్రేణుల నుంచి కూడా పెద్దగా మద్దతు లభించడం లేదు. పైగా ఈ రకమైన అతి దూకుడు వల్ల స్థానికంగా ప్రశాంతంగా ఉన్న కేడర్‌లో కూడా అనవసర ఉద్రిక్తతలు పెరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అనిల్ కుమార్ యాదవ్ ఎంతగా హడావుడి చేసినా, జగన్‌ను మెప్పించేందుకు ఎంతటి తీవ్ర వ్యాఖ్యలు చేసినా, రాబోయే రోజుల్లో ఆయనకు నెల్లూరు సిటీ టికెట్ లేదా ఇన్ ఛార్జ్ పదవి దక్కే అవకాశాలు దాదాపు శూన్యమనే ప్రచారం నెల్లూరు రాజకీయాల్లో గట్టిగా సాగుతోంది. స్వపక్షంలోనే సీనియర్ల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకత, అధిష్టానంలో చంద్రశేఖర్ రెడ్డికి ఉన్న ప్రాధాన్యత, జగన్ రాజకీయ వ్యూహాల దృష్ట్యా అనిల్ నెల్లూరు రీ-ఎంట్రీ ఒక కలగానే మిగిలిపోయే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# రూ.2,000 వరకు యూపీఐ చెల్లింపులపై బ్యాంక్ ఛార్జీలు ఉండవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16, (న్యూస్ పల్స్) యూపీఐ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక స్పష్టత ఇచ్చింది. రూ.2,000 వరకు జరిగే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలపై బ్యాంకులు ఎలాంటి ఛార్జీలు విధించకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే రూ.2,000 వరకు ఖీబీఖజీఎ డెబిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపులపైనా బ్యాంకులు ఛార్జీలు వసూలు చేయడానికి వీలు లేదని పేర్కొంది.కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఖజీఎఎవనిబి జీనిట ూవబిబిశ్రీవఎవనిబి ూఎబబివఎబ ంఇబి కింద నిబంధనల్లో మార్పులు చేస్తూ ఈ నోటిఫికేషన్‌ను జారీ చేశారు.రూ.2,000 వరకు యూపీఐ రూపే డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేసే వ్యక్తుల నుంచి బ్యాంకులు, సిస్టమ్ ప్రొవైడర్లు ఎలాంటి ప్రత్యక్ష లేదా పరోక్ష ఛార్జీలు వసూలు చేయకూడదని ప్రభుత్వం తెలిపింది. చెల్లింపు చేసే వ్యక్తితో పాటు చెల్లింపు స్వీకరించే వ్యక్తిపై కూడా ఇలాంటి ఛార్జీలు విధించకూడదని స్పష్టం చేసింది.ఈ లావాదేవీలను ప్రభుత్వం అధికారికంగా "ఎలక్ట్రానిక్ మోడ్ ఆఫ్ పేమెంట్"గా వర్గీకరించింది. చెల్లింపులపై ఛార్జీలు విధించే అవకాశం ఉందంటూ చర్చ జరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ స్పష్టత ఇచ్చింది. వినియోగదారులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేసేందుకు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని గత నెలలోనే ప్రభుత్వం వెల్లడించింది.ముఖ్యంగా లావాదేవీలు పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వ్యాపారులపై కూడా అన్ని యూపీఐ లావాదేవీలకు వర్తించే విధంగా ఎలాంటి విధించబోమని స్పష్టం చేసింది.భవిష్యత్తులో నిర్దిష్ట పరిమితికి మించిన కొన్ని యూపీఐవ్యాపార లావాదేవీలపై మాత్రమే ఎండీఆర్ విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. అయితే ఈ ఛార్జీలు డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లావాదేవీలపై ప్రస్తుతం వర్తించే పోలిస్తే గణనీయంగా తక్కువగా ఉంటాయని పేర్కొంది.దేశవ్యాప్తంగా రోజువారీ చెల్లింపులకు వినియోగం భారీగా పెరిగిన నేపథ్యంలో కేంద్రం తాజా స్పష్టత వినియోగదారులకు ఊరటనిచ్చే అంశంగా మారింది. ముఖ్యంగా చిన్న మొత్తాల చెల్లింపుల్లో అదనపు ఛార్జీల భారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేయడంతోయూపీఐ వినియోగం మరింత సులభంగా కొనసాగనుంది.

# తిరుమలలో వరుణయాగం తర్వాత కుంభవృష్టి

తిరమల, సెప్టెంబర్ 16, కలియుగ వైకుంఠముగా తిరుమల తిరుపతికి పేరు ఉంది. నిత్య కళ్యాణం, పచ్చ తోరణంగా ఈ క్షేత్రం భాసిల్లుతూ ఉంటుంది. ఈ ప్రాంతంలో ప్రతిరోజు పండుగలాగే ఉంటుంది. దేశవ్యాప్తంగా యాత్రికులు ఈ ప్రాంతానికి వస్తూ ఉంటారు. అందువల్లే తిరుమల నిత్యం యాత్రికులతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఇక అన్నదాన సత్రంలో అయితే రోజూ వేలాదిమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తూ ఉంటారు. తిరుమల కొండమీద ఉంటుంది. ఇక్కడ ప్రకృతి కూడా రమణీయంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం విశేషంగా కృషి చేస్తూ ఉంటుంది. కాలుష్యానికి ఏమాత్రం ఆస్కారం లేకుండా.. కొండమీద జీవవైవిధ్యం దెబ్బ తినకుండా ప్రయత్నాలు చేస్తూ ఉంటుంది. అందువల్లే తిరుమల తిరుపతి ప్రపంచంలోనే అత్యంత ఆహ్లాదకరమైన దివ్య క్షేత్రంగా పేరుపొందింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంత మంది యాత్రికులు వచ్చినా సరే వారందరికీ.. నీటి సౌకర్యం.. ఇతర వసతి సౌకర్యాలు తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తూ ఉంటుంది. ఈ స్థాయిలో నీటి సౌకర్యం కల్పించాలంటే కచ్చితంగా మెరుగైన వనరులు ఉండాలి. ఆ స్థాయిలో తిరుమల తిరుపతికి వనరులు ఉన్నాయి. వాటిని ఎప్పటికప్పుడు నీటితో నిండి ఉండేలాగా దేవస్థానం కృషి చేస్తూ ఉంటుంది. అయితే ఈ సంవత్సరం ఎల్ నీనో ప్రభావం వల్ల అంతగా వర్షాలు కురవలేదు. తిరుమల తిరుపతి ప్రాంతంలో ప్రతి ఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తూ ఉంటాయి. కానీ ఈ ఏడాది పరిస్థితి అలా లేదు. పైగా బ్రహ్మోత్సవాల సమయంలో నీటి వినియోగం అధికంగా ఉంటుంది. ఈ సమయంలో ఉన్న వనరులలో అంతగా నీరు లేకపోవడంతో దేవస్థానం ఆందోళన చెందింది. ఈ క్రమంలో ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించారు. వరుణ యాగం పూర్తి కావడంతో తిరుమల తిరుపతి దేవస్థానంలో అతి భారీ వర్షం కురిసింది. గంటపాటు విస్తారంగా వర్షం కురవడంతో రోడ్ల మీద వరద నీరు విస్తారంగా ప్రవహించింది. భక్తులు ఆలయ సమీపంలోని వాహన మండపం.. రామ్ బగీచా ఎదురుగా ఉన్న షెడ్లలో తలదాచుకున్నారు. కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో ఎండ వేడి విపరీతంగా ఉంది. ఈ సమయంలో వర్షం కురవడం భక్తులకు ఉపశమనం కలిగించింది. తిరుపతిలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఇటీవల వరుణ యాగం పూర్తయిన తర్వాత వర్షం కురవడంతో దేవస్థానం అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో వర్షపు నీటిని వృధా కాకుండా డ్యామ్లలోకి తరలించే ఏర్పాట్లు ఉంటాయి. అందువల్లే వర్షపు నీరు డ్యామ్ లలోకి చేరడంతో భక్తులకు నీటి అవసరాలు తీరుతాయని దేవస్థాన అధికారులు చెబుతున్నారు.

# 22న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 16, ఏపీలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత ప్రక్రియ స్పీడందుకుంది. 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాను రూపొందించి, ప్రచురణ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను సెప్టెంబర్ 22న ప్రకటించాలని నిర్ణయించారు. ఈ ఏడాది జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా ఈ లిస్ట్‌ను రూపొందించాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి చేయనున్నారు. దీంతో అక్కడ సెప్టెంబర్ 3 నాటికే ఓటర్ల లిస్ట్ ప్రచురణ పూర్తి చేయనున్నారు. రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తైన 58 చోట్ల సెప్టెంబరు 3నే ఓటర్ల జాబితాలను ప్రకటించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి చేయనున్నారు. దీంతో ఆయా చోట్ల ఓటర్ల లిస్టుల ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ సెప్టెంబరు 13న ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎస్ఈసీ.. సెప్టెంబరు 22న ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఓటర్ల లిస్టుల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ రెడీ అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమం అవ్వనుంది. కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ స్పీడందుకోవడంతో ఇప్పటికే రాజకీయ పార్టీల్లో ఆసక్తి నెలకొంది. పురపాలక ఎన్నికలకు అవసరమైన పాలనా, ఎన్నికలపర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసేందుకు ఎస్ఈసీ చర్యలు ప్రారంభించింది. ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలపై ఎన్నికల సంఘం దృష్టి సారించనుంది. 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాల్లో ఓటర్ల జాబితాల తయారీకి సంబంధించి తాజా నోటిఫికేషన్ల జారీతో పురపాలక ఎన్నికల ప్రక్రియకు ముందడుగు పడింది. ఈ నెల 22న వార్డుల వారీగా లిస్టులు ప్రచురించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి.

# ఎవరీ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్

హైదరాబాద్ సెప్టెంబర్ 16, ఆగాఖాన్ 5 తెలంగాణ పర్యటన రాష్ట్ర అభివృద్ధి ముఖచిత్రంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన ఆయనకు తెలంగాణ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లి ప్రిన్స్ రహీమ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. మరోవైపు, తెలంగాణ గవర్నర్ సైతం ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.5 కోట్ల మందికి పైగా ఉన్న షియా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువుకు ఇచ్చే వంశపారంపర్య గౌరవ నామమే 'ఆగా ఖాన్'. ప్రవక్త ముహమ్మద్ వారసత్వ పరంపరలో ఇస్మాయిలీ ఇమామ్‌ల నాయకత్వం కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ 5 ఈ ప్రతిష్టాత్మక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ప్రపంచ వేదికలపై పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, చారిత్రక కట్టడాల సంరక్షణలో తన వంశ ప్రతిష్టను చాటుతున్నారు. ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ అనేది లాభాపేక్ష లేని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల్లో ఒకటి. మతం, కులం, జాతితో సంబంధం లేకుండా నిరుపేదలు, అణగారిన వర్గాల జీవన ప్రమాణాలను పెంచడమే దీని ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, నాణ్యమైన ఆసుపత్రుల నిర్వహిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మైక్రోఫైనాన్స్, పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ద్వారా ప్రపంచ ప్రఖ్యాత చారిత్రక కట్టడాలు, హెరిటేజ్ ప్రదేశాల పునరుద్ధరణ చేపట్టింది. హైదరాబాద్ నగరంతో ఈ సంస్థకు దశాబ్దాల బంధం ఉంది. కుతుబ్ షాహీ సమాధుల పునరుద్ధరణ ప్రాజెక్టును అత్యంత శాస్త్రీయంగా చేపట్టి, ప్రపంచ స్థాయి వారసత్వ సంపదగా తీర్చిదిద్దడంలో ఆగా ఖాన్ ట్రస్ట్ కీలక పాత్ర పోషించింది. అలాగే శంషాబాద్ సమీపంలో ఏర్పాటైన 'ఆగా ఖాన్ అకాడమీ' ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందుతోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం సాంప్రదాయ పారిశ్రామిక అభివృద్ధి మాత్రమే కాకుండా సుస్థిర అభివృద్ధి, హెరిటేజ్ టూరిజం, సామాజిక మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో భాగస్వామ్యం రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని భావిస్తోంది. ఆగా ఖాన్ సంస్థలతో అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, పరస్పర సహకార వేదికలు 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు అంతర్జాతీయ విశ్వసనీయతను తెస్తాయి. హైదరాబాద్‌లోని చారిత్రక కట్టడాల పరిరక్షణ, మూసీ నది పునరుజ్జీవనం, అర్బన్ ప్లానింగ్ వంటి ప్రాజెక్టుల్లో ఆగాఖాన్ అనుభవాన్ని ప్రభుత్వం వినియోగించుకోవచ్చు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, ఆరోగ్య రంగాల్లో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలకు ఇది బాటలు వేస్తుంది. వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర పట్టణాభివృద్ధి విధానాల్లో సాంకేతిక సహకారం లభిస్తుంది. అందుకే ఆగాఖాన్ ఫౌండేషన్ తో తెలంగాణ బలమైన బంధాన్ని కోరుకుంటోంది.

# విశాఖలో పోషణ్ మాసం

విశాఖ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ 2026లో భాగంగా విశాఖలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహించనున్న పోషణ్ మాసం కార్యక్రమాల్లో భాగంగా ఓల్డ్ పోస్టాఫీస్ పరిధిలోని షాదీఖానాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోషకాహారం, ఆహార వైవిధ్యత, సమతుల్య ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోషణ్ మాసం కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

# పాలిటిక్స్ లోకి హైడ్రా రంగనాథ్.. పోటీ అక్కడి నుంచే..



హైదరాబాద్, సెప్టెంబర్ 16, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో చెరువులు.. కుంటలు.. నాలాల ఆక్రమణ లేకుండా హైడ్రా అనే వ్యవస్థను తెరమీదకు తీసుకొచ్చారు. దీనికి కమిషనర్ గా సీనియర్ ఐపీఎస్ అధికారి రంగనాథ్ ను నియమించారు. రంగనాథ్ కు ముక్కుసూటిగా పని చేస్తారు అనే పేరు ఉంది. పైగా ఆయన గతంలో తెలంగాణలో అనేక ప్రాంతాలలో పోలీసు ఉన్నతాధికారిగా పని చేశారు. అనేక కీలకమైన కేసులను సాల్వ్ చేశారు. భూ అక్రమలకు పాల్పడే వ్యక్తుల గుండెల్లో నిద్రపోయారు. అంతటి కేసీఆర్ కూడా వరంగల్ లాంటి నగరానికి కమిషనర్ పోలీస్ గా రంగనాథ్ ను నియమించారు. రంగనాథ్ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రిక హైడ్రాకు కమిషనర్ గా వ్యవహరిస్తున్నారు. అనేక చెరువులను రక్షించారు. కుంటలను బాగు చేశారు. నాలాలను పరిరక్షించారు. ఒక ముక్కలో చెప్పాలంటే విప్లవాత్మక విధానాలకు శ్రీకారం చుడుతున్నారు. కోర్టుల ద్వారా కొంతమంది వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నప్పటికీ.. రంగనాథ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి బలమైన సపోర్టు లభిస్తుంది. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు సవాల్ చేస్తూ మళ్ళీ ప్రభుత్వం హైకోర్టులో వేరే బెంచ్ ను ఆశ్రయించడంతో రంగనాథ్ మీద వచ్చిన వ్యతిరేకత ఒక్కసారిగా పత్తా లేకుండా పోయింది. రంగనాథ్ గురించి ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఒకటి చర్చకు దారి తీస్తోంది. హైదరాబాద్ నగరంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనానికి రంగనాథ్ హాజరయ్యారు. ఈ సమయంలో కూటమిలో ఉన్న నాయకులు మొత్తం హాజరు కావడం విశేషం. ఎంపీలు సానా సతీష్.. లక్ష్మణ్.. ఇంకా మున్నూరు కాపు సామాజిక వర్గంలో కీరకమైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వంటి వారి హాజరయ్యారు. దానికి రంగనాథ కూడా హాజరయ్యారు. వాస్తవానికి కుల సంఘాల సమావేశాలకు.. ఇతర భేటీలకు రంగనాథ్ హాజరవుతూనే ఉంటారు. ఈ విషయంలో ఆయన మీద విమర్శలు ఉన్నప్పటికీ పట్టించుకోరు. అయితే కూటమిలో ఉన్న ఎంపీలు. ఇతర నాయకులు హాజరైన నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో రంగనాథ్ ఎంపీగా పోటీ చేస్తారని తెలుస్తోంది. ఏపీలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఆయన బరిలో ఉంటారని ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి పోలీసు అధికారులు రాజకీయ నాయకులుగా మారిన ఉదాహరణలు అనేక ఉన్నాయి. దీనికి రంగనాథ్ మినహాయింపు కాదు. పైగా రంగనాథ్ కు కూడా పొలిటికల్ లక్ష్యాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ ప్రకారం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో కూటమి లో ఉన్న ఏదో ఒక పార్టీ నుంచి ఆయన పోటీ చేసే అవకాశం ఉంది. గతంలో ఆయన పవన్ కళ్యాణ్ ను కలిశారు. చిరంజీవి కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ముద్రపడ్డారు. ఈ నేపథ్యంలో జనసేనలో చేరి.. ఎంపీగా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి తెలుస్తోంది. అయితే ఇది ప్రచారమేనా.. ఊహాగానామా అనేది త్వరలోనే తేలనుంది.

# 22ఏపై డైరక్ట్ ఫైట్..

హైదరాబాద్, సెప్టెంబర్ 16, శాసనమండలి సమావేశాలు నిరవధికంగా వాయిదా పడినప్పటికీ.. శాసనసభను మాత్రం పొడిగించి, రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ అంశంపై స్వల్పకాలిక చర్చను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడం వెనుక కాంగ్రెస్ పక్కా రాజకీయ, వ్యూహాత్మక లెక్కలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా ఒక సెషన్ ముగింపు దశకు చేరినప్పుడు ఉభయ సభలూ ఒకేసారి నిరవధికంగా వాయిదా పడటం ఆనవాయితీ. కానీ, అసెంబ్లీని ప్రత్యేకంగా కొనసాగించడం ద్వారా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ వివాదాలు, ధరణి చుట్టూ గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన చీకటి ఒప్పందాలను అసెంబ్లీ రికార్డుల్లో అధికారికంగా నమోదు చేయించేందుకు ఒక భారీ రాజకీయ వేదికను సిద్ధం చేసుకుందని భావిస్తున్నారు. ఈ చర్చ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు విధాలుగా కలిసివచ్చే అస్త్రం. మొదటిది.. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు సస్పెన్షన్‌కు గురికావడంతో, సభలో ప్రభుత్వ దూకుడును అడ్డుకునే లేదా ప్రతిపక్ష వాణిని బలంగా వినిపించే ప్రధాన ప్రతిపక్ష గొంతు లేకుండా పోయింది. స్పీకర్ వివాదం, అరెస్టులతో వచ్చిన రాజకీయ రగడను పక్కకునెట్టి.. ప్రజలతో నేరుగా ముడిపడి ఉన్న భూ సమస్యల వైపు ప్రజా దృష్టిని మళ్లించేందుకు ఇది అద్భుతమైన అవకాశం. తెలంగాణ సమాజంలో ధరణి పోర్టల్, సెక్షన్ 22ఏ కింద లక్షలాది ఎకరాల పట్టా భూములు నిషేధిత జాబితాలో చిక్కుకుపోయి రైతులు, మధ్యతరగతి ప్రజలు పడిన వేదన అంతా ఇంతా కాదు. ఈ సున్నితమైన అంశంపై రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వివరాలు బహిర్గతం చేస్తే, అది ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న పాత వ్యతిరేకతను మళ్లీ తాజా పరుస్తుందన్నది ప్రభుత్వ వ్యూహం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని జరిగిన భూ బదలాయింపులు, హైదరాబాద్ శివార్లతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో విలువైన అసైన్డ్, ఇనాం, వక్ఫ్, దేవాదాయ భూములను సెక్షన్ 22ఏ నుంచి ఎలా తప్పించారు? వాటిని ఎవరి బినామీలకు కట్టబెట్టారు? అన్న రికార్డులను రేవంత్ రెడ్డి సభ ముందు ఉంచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గతంలో ధరణి వ్యవహారాలను నడిపిన ఒకరిద్దరు ఉన్నతాధికారులు, కీలక నేతల కనుసన్నల్లోనే వేల కోట్ల విలువైన భూముల నిషేధాలను ఎత్తివేశారనే ఆరోపణలు ఉన్నాయి. వాటికి సంబంధించిన సర్వే నంబర్లు, రికార్డుల సవరణ తేదీలు, అక్రమ రిజిస్ట్రేషన్ల ఫైళ్లను స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టి ధరణి బండారాన్ని బట్టబయలు చేయనున్నారన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి వ్యవస్థ ద్వారా తాము ఆ సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నామో ప్రజలకు వివరించడం రేవంత్ రెడ్డి లక్ష్యం. నిషేధిత జాబితాలో అన్యాయంగా చిక్కుకుపోయిన నిజమైన రైతుల భూములను విముక్తి చేసేందుకు విధివిధానాలను, కలెక్టర్లకు ఇచ్చిన అధికారాలను వివరిస్తూ.. తాము పరిష్కారకర్తలు అనే ఇమేజ్‌ను సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. మండలిని పక్కనపెట్టి అసెంబ్లీలో 22ఏ చర్చను కొనసాగించడం అనేది బీఆర్ఎస్‌ను పూర్తిగా డిఫెన్స్‌లోకి నెట్టే పక్కా పొలిటికల్ చెక్‌మేట్. స్పీకర్ నిరసనలతో మైలేజ్ సాధించాలనుకున్న గులాబీ పార్టీకి, అసెంబ్లీ సాక్షిగా 'ధరణి స్కామ్' రూపంలో ఎదురుదెబ్బ కొట్టేందుకు రేవంత్ రెడ్డి రంగం సిద్ధం చేశారు.

# శంకర్ పై మళ్లీ రౌడీషీట్...

హైదరాబాద్ సెప్టెంబర్ 16, హైదరాబాద్‌లోని పాతబస్తీ, సెంట్రల్ జోన్ పరిధిలో ఒకప్పుడు సంచలనం సృష్టించిన చిన్నబోయిన శంకర్ అలియాస్ అంబర్‌పేట శంకర్ పేరు నగరంలో మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. గతాన్ని మరిచిపోయి మంచివాడిగా మారినట్లుగా నటిస్తున్న ఈ పాత నేరస్తుడిపై అంబర్‌పేట పోలీసులు తాజాగా మరోసారి రౌడీషీట్ రీఓపెన్ చేశారు. గతంలో ఇతనిపై ఉన్న కేసుల తీవ్రత తగ్గడం, కొత్త నేరాలకు దూరంగా ఉన్నాడనే నెపంతో 2019లో రౌడీషీట్‌ను ఎత్తివేసినప్పటికీ.. ఇటీవల కాలంలో వరుసగా వివాదాస్పద సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడుతుండటంతో పోలీసులు మళ్లీ ఫోకస్ పెట్టారు. అంబర్‌పేట శంకర్ నేర చరిత్రను పరిశీలిస్తే.. నగరంలో ల్యాండ్ సెటిల్‌మెంట్లు, కబ్జాలు, బెదిరింపులు , రౌడీయిజంలో ఇతని పేరు ప్రముఖంగా వినిపించేది. అంబర్‌పేట, మలక్‌పేట్, కాచిగూడ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై డజనుకు పైగా తీవ్రమైన కేసులు నమోదయ్యాయి. స్థానిక భూవివాదాల్లో జోక్యం చేసుకుంటూ, తమ వర్గాన్ని బెదిరించి సెటిల్మెంట్లు చేయడం ఇతని ప్రధాన శైలి. ఈ క్రమంలోనే గతంలో ఇతనిపై పోలీసులు రౌడీషీట్ తెరిచి, నగర సరిహద్దుల నుండి బహిష్కరించడం లాంటి కఠిన చర్యలు కూడా తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో అంబర్‌పేట శంకర్ మళ్లీ పాత దందాలను ప్రారంభించినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గాజులరామారం ప్రాంతంలో బిల్డర్లకు తెలియకుండా స్థలాలను విక్రయించడం, ఓ ప్రముఖ బిల్డర్‌ను నేరుగా బెదిరించి రూ. కోట్లలో డీల్ కుదుర్చుకోవడానికి ఒత్తిడి తెచ్చాడనే ఆరోపణలపై బంజాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అలాగే ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ నిర్వాహకుడు, మధ్యవర్తులతో కలిసి సెటిల్‌మెంట్ పేరిట వ్యాపారులను బెదిరించిన ఘటనల్లోనూ ఇతని పాత్ర బయటపడింది. వరుసగా ఫిర్యాదులు రావడం, మళ్లీ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడని నిర్ధారించుకున్న పోలీసులు.. శంకర్‌ను మళ్లీ పోలీస్ రాడార్‌లోకి తీసుకువచ్చారు. ఇందులో భాగంగానే అంబర్‌పేట పోలీసులు అధికారికంగా అతడిపై రౌడీషీట్‌ను పునరుద్ధరించారు. ఇకపై ప్రతి రోజు రాత్రి పోలీస్ స్టేషన్‌కు వచ్చి హాజరు పడటంతో పాటు, అతడి ఆర్థిక మూలాలు, ల్యాండ్ సెటిల్‌మెంట్ల వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. నేర చరిత్రను వీడకుండా మళ్లీ రౌడీయిజానికి దిగితే గుండా యాక్ట్ ప్రయోగిస్తామని పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు.

# ట్రాన్స్ జెండర్లకు లోకల్ బాడీస్ లో రిజర్వేషన్

హైదరాబాద్ సెప్టెంబర్ 16, హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా నకిలీ హిజ్రాలు, క్రాస్ డ్రెస్సర్లు శుభకార్యాలు, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి బరితెగించి దందాలు చేయడం, అసభ్యకర ప్రవర్తనతో బెదిరించి డబ్బులు వసూలు చేయడంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అదే సమయంలో, సమాజంలో వివక్షకు గురవుతున్న నిజమైన ట్రాన్స్‌జెండర్లను నేర మార్గం లేదా భిక్షాటన నుంచి బయటకు తీసి, వారిని గౌరవప్రదమైన వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. కేవలం పోలీసుల లాఠీలతో శాంతిభద్రతల సమస్యను తీర్చడమే కాకుండా, వారికి రాజకీయ, సామాజిక సాధికారత కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న అడుగులు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి.ట్రాన్స్‌జెండర్ల సాధికారతలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఒక విప్లవాత్మక బిల్లుకు ఆమోదముద్ర వేసింది. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 కి అవసరమైన కీలక సవరణలు చేస్తూ తెలంగాణ మున్సిపాలిటీల సవరణ బిల్లు ను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ నూతన చట్ట సవరణ ప్రకారం.. హైదరాబాద్ నగరానికి సంబంధించి కోర్ అర్బన్ రీజియన్ వెలుపల ఉన్న రాష్ట్రంలోని 9 ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, రామగుండం వంటి కార్పొరేషన్లలలో ట్రాన్స్‌జెండర్లకు స్థానిక పాలనలో అవకాశం కల్పిస్తారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక ట్రాన్స్‌జెండర్‌ను కో–ఆప్షన్ సభ్యుడిగా ప్రభుత్వం నేరుగా నామినేట్ చేయనుంది.స్థానిక ప్రభుత్వాల చట్టాల్లో ఒక సామాజిక వర్గానికి, అదీ ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లకు కౌన్సిల్స్ లేదా కార్పొరేషన్లలో చట్టబద్ధంగా కో–ఆప్షన్ సభ్యత్వాలు కల్పించడం భారతదేశంలోనే ఇది మొదటిసారి. నిర్ణయాధికారం ఉన్న స్థానిక పాలకమండళ్లలో వారు కూర్చోవడం ద్వారా తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఆవాస, విద్యా, ఆరోగ్య సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తుంది. ఉనికి కోల్పోయిన వర్గానికి చట్టసభలు, పాలనా వ్యవస్థల్లో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పాలనా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే పరిమితం కాకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల తెలంగాణ హైడ్రా వ్యవస్థలో ట్రాన్స్‌జెండర్లను కమాండోలుగా నియమించడం, నిరసనలు, ఆక్రమణల తొలగింపు వేళ వారి సేవలను వాడుకోవడం నగరంలో పెద్ద ట్విస్ట్‌గా మారింది. అంతేకాకుండా, ట్రాఫిక్ నిర్వహణ కోసం ట్రాఫిక్ వాలంటీర్లు గా కూడా ట్రాన్స్‌జెండర్లను నియమించి వారికి నిలకడైన వేతనాలు అందిస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లుగా, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవకాశం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.ఒకవైపు క్రాస్ డ్రెస్సర్లు, నకిలీ హిజ్రాల పేరుతో అమాయక ప్రజలను, నవ దంపతులను వేధిస్తున్న ముఠాలపై ఖాకీలు కఠిన చర్యలు తీసుకుంటుంటే.. మరొకవైపు అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వమే అధికారిక గుర్తింపు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు ఇవ్వడం వల్ల స్పష్టమైన గీత ఏర్పడుతోంది. కఠినమైన లా అండ్ ఆర్డర్ చర్యలతో పాటు సమాంతరంగా సామాజిక పునరావాసం, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం కల్పించడం తెలంగాణ ప్రభుత్వ దార్శనికతకు అద్దం పడుతోంది.

నకిలీ దందాలను అరికడుతూనే, చట్టసభల్లో సవరణల ద్వారా 9 కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో–ఆప్షన్ సభ్యులుగా చట్టబద్ధమైన స్థానం కల్పించడం తెలంగాణ మోడల్‌ను దేశంలోనే ప్రత్యేకంగా నిలబెట్టింది. ఈ నిర్ణయాలు క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా అమలైతే, నగరంలో హిజ్రాల వేధింపుల సమస్య శాశ్వతంగా రూపుమాసిపోవడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చునని అంచనా వేస్తున్నారు.

# ఎవరికి వారే యమునా తీరే... బీజేపీ ఎమ్మెల్యేలు రూటే

హైదరాబాద్ సెప్టెంబర్ 16, తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని చెప్పుకునే భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో అంతర్గత కుమ్ములాటలు, సమన్వయ లోపం తీవ్రంగా వెంటాడుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ప్రత్యామ్నాయంగా ఎదగడానికి రాజకీయంగా ఎంతో సానుకూల వాతావరణం, ప్రజల్లో ఆదరణ కనిపిస్తున్నప్పటికీ.. పార్టీలోని నేతల వైఖరి మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటోంది. ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకోవడం, అంతర్గతంగా గోతులు తవ్వుకోవడం వంటి పరిణామాలు పార్టీ ఎదుగుదలకు ప్రధాన అవరోధంగా మారుతున్నాయి. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యేల వ్యవహారశైలి ఈ వాదనలకు మరింత బలాన్ని చేకూర్చింది.అసెంబ్లీలో ప్రభుత్వంపై సమష్టిగా పోరాడి, ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన బీజేపీ ఎమ్మెల్యేలు ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో వ్యవహరించడం చర్చనీయాంశమైంది. ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో ఉమ్మడి వ్యూహం పూర్తిగా కొరవడింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తున్న తరుణంలో, కొందరు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లలో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. మరికొందరు సభ్యులు సభ సాక్షిగానే మంత్రులపై బహిరంగంగా పొగడ్తల వర్షం కురిపించడం సొంత పార్టీ శ్రేణులకే విస్మయం కలిగించింది.ముఖ్యంగా విధానపరమైన నిర్ణయాలపై కూడా బీజేపీ ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కనిపించలేదు. కీలకమైన డేటా సెంటర్ల ఏర్పాటు విషయంలో ఒక ఎమ్మెల్యే వ్యతిరేక గళం వినిపిస్తే, మరో ఎమ్మెల్యే అదే వేదికపై స్వాగతిస్తూ మాట్లాడటం తీవ్ర సమన్వయ లోపాన్ని బహిర్గతం చేసింది. ప్రజా సమస్యలపై పోరాటాల్లోనూ ఇదే ఒంటెద్దు పోకడ కనిపించింది. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పంటల బీమా పథకం అమలు కోరుతూ అసెంబ్లీకి వినూత్నంగా ట్రాక్టర్‌పై ర్యాలీగా రాగా, ఆ నిరసనలో తోటి ఎమ్మెల్యేలెవరూ పాలుపంచుకోకపోవడం పార్టీలోని విభేదాలను స్పష్టం చేసింది.సమావేశాల ప్రారంభం నుంచి ప్రభుత్వం బీజేపీ పట్ల వ్యవహరించిన తీరుపై పార్టీ నాయకత్వంలో అసంతృప్తి వ్యక్తమైంది. మొదటి మూడు రోజుల పాటు బీజేపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించడం, ప్రశ్నలకు సరైన సమాధానాలు రాకపోగా ఎదురుదాడి జరగడంతో ఆఖరి రోజు సభను బహిష్కరించాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. అయితే, ఈ నిర్ణయంపై ఎమ్మెల్యేలంతా ఏకతాటిపైకి రాలేకపోయారు. పార్టీ వ్యూహాన్ని లెక్కచేయకుండా నాలుగో రోజు కొందరు ఎమ్మెల్యేలు యథావిధిగా సభకు హాజరయ్యారు. ఒక ప్రజాస్వామ్య వేదికపై పార్టీగా నిలబడాల్సిన కీలక సమయంలో ఇలాంటి క్రమశిక్షణా రాహిత్యం బహిర్గతం కావడం రాజకీయంగా బీజేపీని ఆత్మరక్షణలో పడేసింది.తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు దీటైన ప్రతిపక్షంగా అవతరించేందుకు బీజేపీకి విస్తృతమైన అవకాశాలున్నాయి. అయితే, సమర్థవంతమైన నాయకత్వ నిర్మాణం లేకపోవడం, ఉన్న నేతలు కలిసికట్టుగా అడుగులు వేయకపోవడం పార్టీకి శాపంగా మారుతోంది. అసెంబ్లీ వేదికగా ప్రజల పక్షాన నిలబడాల్సిన వేళ.. తమ స్వప్రయోజనాలు, భిన్నాభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తున్న తీరు క్షేత్రస్థాయి కార్యకర్తలను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది.

అసెంబ్లీ సాక్షిగా బట్టబయలైన ఈ అంతర్గత విభేదాలు, వ్యక్తిగత ఎజెండాలు ఇలాగే కొనసాగితే.. ప్రజల్లో పార్టీపై విశ్వసనీయత సన్నగిల్లే ప్రమాదం ఉందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# రూ. 2 కోట్లు దాటేసిన ఇళ్లు...

హైదరాబాద్ సెప్టెంబర్ 16, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కొనుగోలుదారుల ప్రాధాన్యతలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల క్రెడాయ్, క్రే మ్యాట్రిక్స్ విడుదల చేసిన నివేదికల ప్రకారం.. నగరంలో ఇళ్ల విక్రయ సంఖ్య కంటే విక్రయాల వ్యాపార విలువ గణనీయంగా పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే సగటు ఇంటి కొనుగోలు ధర ఏకంగా 10 శాతం మేర పెరిగి, రూ.1.85 కోట్ల నుంచి రూ.2.03 కోట్లకు చేరింది. ఏటా సుమారు 2,300 చదరపు అడుగుల సగటు విస్తీర్ణం కలిగిన పెద్ద ఇళ్లకు డిమాండ్ ఉండటమే ఈ సగటు ధర పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచిందిప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌ను పరిశీలిస్తే.. చిన్న సైజు ఫ్లాట్లు లేదా 2ఃఊఖ అపార్ట్‌మెంట్ల కంటే పెద్ద విస్తీర్ణం కలిగిన 3ఃఊఖ, 4ఃఊఖ లగ్జరీ అపార్ట్‌మెంట్లు, విల్లాల కొనుగోలుకే నివాసదారులు మొగ్గు చూపుతున్నారు. కరోనా మహమ్మారి తదుపరి ఏర్పడిన వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతి, జీవనశైలి మార్పులు , ఐటీ, /కార్పొరేట్ ఉద్యోగుల ఆర్థిక స్థిరత్వం కారణంగా ప్రీమియం, గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులకు డిమాండ్ పెరిగింది. విశాలమైన హాల్స్, హోమ్ ఆఫీస్ స్పేస్, క్లబ్ హౌస్ వసతులు ఉన్న లగ్జరీ గృహాలనే కొనుగోలుదారులు ఎంచుకుంటున్నారు.ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో నగరవ్యాప్తంగా సుమారు 26,000 పైచిలుకు ఇళ్లు అమ్ముడుపోగా, వాటి మొత్తం వ్యాపార విలువ రూ.52,913 కోట్లు దాటాయి. విక్రయించిన మొత్తం ఇళ్ల విస్తీర్ణంలో సుమారు 60 మిలియన్ చదరపు అడుగులను నమోదు చేసి దేశంలోనే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. గచ్చిబౌలి, కొండాపూర్, కోకపేట్, తెల్లాపూర్ , నార్సింగి వంటి వెస్ట్ హైదరాబాద్‌లోని ప్రధాన ఐటీ కారిడార్లలోని లగ్జరీ ప్రాజెక్టుల విక్రయాలే ఈ రికార్డు స్థాయి విక్రయాల విలువను నడిపించాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.కొనుగోలుదారుల మైండ్‌సెట్‌లో వచ్చిన ఈ ఊహించని మార్పుకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ బిల్డర్లు, డెవలపర్లు కూడా తమ సరికొత్త ప్రాజెక్టులను ప్లాన్ చేస్తున్నారు. చిన్న ఫ్లాట్ల నిర్మాణం తగ్గించి, ఆధునిక సదుపాయాలు మరియు ప్రాక్టికల్ డిజైన్‌తో కూడిన పెద్ద ఇళ్ల నిర్మాణానికే పెద్దపీట వేస్తున్నారు. మౌలిక వసతుల విస్తరణ, కనెక్టివిటీ మరియు మెట్రో కారిడార్ల పనులతో ముడిపడి ఉన్న హైదరాబాద్ ప్రాపర్టీ మార్కెట్.. కేవలం విక్రయాల సంఖ్యలోనే కాకుండా విలువ పరంగా కూడా ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీ స్థాయికి ఎదుగుతోందని భావిస్తున్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

అనంతపురం టౌన్ దేవాలయాలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అనంతపురం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 40 లక్షలు విలువ చేసే 21 కిలోల వెండి ఆభరణాలు, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. అనంతపురం నగరానికి చెందిన సాయికుమార్ చాంద్ భాష ఇద్దరు మిత్రులు వాహనాలకు వాటర్ సర్వీసింగ్ పని చేస్తూ జీవనం సాగించేవారు వీరికి సత్యసాయి జిల్లాకు చెందిన గుండప్ప గారి సుధమనే మరో మిత్రుడు పరిచయమయ్యాడు వ్యసనాలకు అలవాటు పడి వచ్చిన ఆదాయం సరిపోక దేవాలయాల్లో దొంగతనాలు చేయడం ప్రారంభించారు.ఇలా ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల్లోని దాదాపు 9 దేవాలయాలను టార్గెట్ చేసి ఆధారాలు లభించకుండా సిసి కెమెరాలను ధ్వంసం చేసి చాకచక్యంగా దొంగతనాలకు పాల్పడేవారు కళ్యాణ్ దుర్గం రూరల్ పరిధిలోని రాంపురంలో ఇటీవల మారెమ్మ దేవాలయంలో దొంగతనానికి పాల్పడటంతో పోలీసులు వీరిపై నిఘా ఉంచారు. కళ్యాణ్ దుర్గం రూరల్ పరిధిలో వీరిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు వీరి ముగ్గురిపై ఇదివరకే పాత కేసులు ఐదు ఉన్నట్లు ఎస్పీ చెప్పారు కుటాను అరెస్టు చేసిన పోలీసులను అభినందించారు.

## కోటి ఎకరాలు కాదు.. కేవలం 3.60 లక్షల ఎకరాలే నిషేధిత జాబితాలో ఉన్నాయి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్‌ఎస్ అసత్యాలు మాట్లాడుతోందన్న ఆది శ్రీనివాస్‌బీఆర్‌ఎస్ పాలనలోని తప్పిదాలను సరిదిద్దుతుంటే ఓర్వలేకపోతున్నారని మండిపాటుమాక్ అసెంబ్లీ పేరుతో బీఆర్‌ఎస్ నాటకాలు ఆడుతోందని విమర్శతెలంగాణలో సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితాపై బీఆర్‌ఎస్ పార్టీ పచ్చి అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా కొందరు నేతలు భూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి పాలకులు చేసిన చారిత్రక తప్పిదాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సరిదిద్దుతుంటే ఓర్వలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో ఏకంగా కోటి ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చారంటూ బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వాస్తవానికి హైకోర్టు ఆదేశాలు, తీవ్రమైన న్యాయపరమైన వివాదాలు ఉన్న కేవలం 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో ఉంచినట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదం వల్ల ఎక్కడైనా చిన్నపాటి లోపాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం వెంటనే సరిదిద్దుతోందని తెలిపారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే సభకు హాజరుకాకుండా 'మాక్ అసెంబ్లీ'ల పేరుతో నాటకాలు ఆడటం బీఆర్‌ఎస్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. సభాపతిని, దళిత వర్గాలను, విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అవమానిస్తూ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో ధరణి అడ్డం పెట్టుకుని జరిగిన భూ దారుణాలను త్వరలోనే ఆధారాలతో సహా అసెంబ్లీ వేదికగా బట్టబయలు చేస్తామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

# టీపీసీసీ కొత్త ఇంచార్జ్ ఎవరు...

హైదరాబాద్ సెప్టెంబర్ 16, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరోసారి సంస్థాగత మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మీనాక్షి నటరాజన్ త్వరలోనే ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఉన్నత చదువులకోసం విదేశాలకు వెళ్లాలని ఆమె నిర్ణయించుకోవడంతో, ఆమె స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించేందుకు హైకమాండ్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.కొంతకాలంగా ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో మీనాక్షి నటరాజన్ ఉన్నారు. ఇప్పటికే ఆమె విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకునేందుకు అప్లై చేసుకున్నట్టు సమాచారం. గతంలో కూడా ఆమె విదేశాల్లో చదువుకునేందుకు ప్రయత్నించారు. అయితే పార్టీ హైకమాండ్, రాహుల్ గాంధీ సూచనల మేరకు ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. అయితే, ఉన్నత చదువుల కోసం వచ్చిన సువర్ణావకాశాన్ని వదులుకోవడం ఇష్టం లేక ఆమె మరోసారి హైకమాండ్‌కు తన పరిస్థితిని వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆమె విదేశీ ప్రయాణానికి పార్టీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరో రెండు నెలల పాటు ఆమె ఇంచార్జ్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఈ లోపు ఆమె స్థానంలో పూర్తి స్థాయి బాధ్యతలను మరొకరికి అప్పగించేందుకు హైకమాండ్ ఆలోచిస్తున్నట్టు కనిపిస్తోంది.మీనాక్షి నటరాజన్ స్థానంలో తెలంగాణ బాధ్యతలను ఎవరికి అప్పగించాలనే దానిపై ఏఐసీసీ స్థాయిలో కసరత్తు ప్రారంభమైంది. ఈ పోస్టు కోసం పార్టీ హైకమాండ్ కొంతమంది సీనియర్ల పేర్లను పరిశీలిస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాజకీయాలపై పట్టున్న నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ రేసులో తమిళనాడుకు చెందిన ఇద్దరు కీలక నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తమిళనాడుతో పాటు జాతీయ స్థాయిలోనూ గుర్తింపు ఉన్న ఎంపీ ఒకరు ఈ రేసులో ముందున్నట్టు సమాచారం. అలాగే తమిళనాడుకు చెందిన మరో సీనియర్ నేత, మాజీ ఎంపీ చల్లకుమార్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

మరోవైపు పార్టీలో సుదీర్ఘ అనుభవమున్న సీనియర్ నాయకుడు ముకుల్ వాస్నిక్ పేరు కూడా ప్రచారంలో ఉంది. తెలంగాణ కాంగ్రెస్‌లోని పలువురు సీనియర్ నాయకులతో ముకుల్ వాస్నిక్‌కు దశాబ్దాలుగా మంచి సంబంధాలున్నాయి.

రాష్ట్రంలో పార్టీ అంతర్గత సమీకరణాలను చక్కదిద్దడంలో ఆయన అనుభవం ఉపయోగపడుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కొండా కు దారెటు



తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత హాట్ టాపిక్‌గా మారిన పేరు కొండా సురేఖ. మంత్రివర్గం నుంచి అనూహ్య పరిణామాల నేపథ్యంలో బర్తరఫ్ అయిన తర్వాత ఆమె రాజకీయ భవిష్యత్తు ఎటు వైపు పయనిస్తుందనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, పార్టీ మారే ప్రసక్తే లేదని ఆమె బహిరంగంగానే స్పష్టం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మాత్రం ఇందుకు భిన్నమైన సంకేతాలను ఇస్తున్నాయి. పార్టీలో ఆమె పాత్ర, తీసుకుంటున్న నిర్ణయాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి.మంత్రి పదవిని కోల్పోయిన తర్వాత కొండా సురేఖ అసెంబ్లీ సమావేశాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అంతేకాకుండా, అత్యంత కీలకమైన సీఎల్పీ సమావేశానికి కూడా ఆమె హాజరుకాకపోవడం రాజకీయ వర్గాల్లో అనేక అనుమానాలకు తావిచ్చింది. ఒక మంత్రిగా చక్రం తిప్పిన వ్యక్తి, అదే సభలో సాధారణ ఎమ్మెల్యేగా అడుగుపెట్టడం మానసికంగా కాస్త ఇబ్బందికరంగా ఉండడం సహజం. కానీ, ఇది కేవలం వ్యక్తిగత ఇబ్బంది మాత్రమే కాదని, పార్టీ నాయకత్వం అవలంబిస్తున్న వైఖరిపై, తనను బర్తరఫ్ చేసిన తీరుపై ఆమె నిరసన గళం వినిపిస్తున్నారనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. పార్టీ తీరుపై అలిగినందుకే ఆమె సభకు, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే వాదన బలపడుతోంది.మరోవైపు, మాజీ ఓఎస్డీకి సంబంధించిన వ్యవహారం కొండా సురేఖను మరింత ఇబ్బందికర పరిస్థితులలోకి నెట్టింది. ఈ అంశానికి సంబంధించి పోలీసులు తనను, తన అనుచరులను అనవసరంగా వేధిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆవేదన చెందుతున్నట్లు సమాచారం. అధికార పార్టీలో ఉంటూనే ఇలాంటి పోలీసు వేధింపులను ఎదుర్కోవాల్సి రావడం, సొంత పార్టీ నుంచి తగిన రక్షణ లేకపోవడం ఆమెను తీవ్ర మనస్తాపానికి గురిచేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఆమెను పార్టీ అధిష్టానానికి దూరం చేస్తున్నాయా లేక మరింత ఒంటరి చేస్తున్నాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది.ఈ వివాదాల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ స్వయంగా కొండా సురేఖకు ఫోన్ చేశారని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారంటూ పెద్ద ఎత్తున వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనని, సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం మాత్రమేనని పార్టీ వర్గాలు కొట్టిపారేస్తున్నాయి. అధిష్టానం నుంచి ఎలాంటి అధికారిక జోక్యం లేకపోవడం లేదా ఈ అంశంపై హైకమాండ్ మౌనం వహించడం వెనుక వ్యూహం ఏమిటనేది అంతుచిక్కడం లేదు.ఒకవైపు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని చెబుతూనే, మరోవైపు కీలక సమావేశాలకు, అసెంబ్లీకి పూర్తిగా దూరంగా ఉండడం అనుమానాలకు బలం చేకూరుస్తోంది. సురేఖ అనుసరిస్తున్న ఈ వ్యూహం భవిష్యత్తులో ఎలాంటి సంచలన నిర్ణయాలకు దారితీస్తుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మంత్రి పదవి కోల్పోయిన బాధ, మాజీ ఓఎస్డీ వ్యవహారంలో ఎదురవుతున్న ఒత్తిళ్లు, పార్టీ అంతర్గత సర్దుబాట్ల మధ్య కొండా సురేఖ భవిష్యత్తు ఎలా ఉంటుందనేది అత్యంత ఆసక్తిగా మారింది.

## దేవీపట్నం గిరిజనులకు కూటమి సర్కార్ కరెంటు షాక్

దేవీపట్నం. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం దేవీపట్నం మండలం. రోజుకి మూడుసార్లు, అర్ధరాత్రి రెండు గంటల పాటు కరెంటు తీసేస్తూ గిరిజనులను అంధకారంలోకి నెడుతున్నారు.ప్రజలు ఓటేసి గెలిపించిన నాయకులు కూడా ఈ సమస్యను గాలికి వదిలేస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ అనంతబాబు గారు కరెంటు సమస్య వస్తే తక్షణమే పరిష్కరించేవారని ప్రజల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అలా పట్టించుకునే నాయకుడే లేడని గిరిజనులు వాపోతున్నారు.ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసీపీకి అవకాశం దొరికినట్టేనని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

### గవర్నర్ కాన్వాయ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

### పోరంకి వద్ద ఒక్కసారిగా కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి..

### అప్రమత్తమైన భద్రతా సిబ్బంది

, పెనమలూరు :ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కాన్వాయ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన 63 అడుగుల విజయ గణపతిని దర్శించుకున్న గవర్నర్ తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది.గవర్నర్ కాన్వాయ్ పెనమలూరు మండలం పోరంకి వద్దకు చేరుకున్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి ఒక్కసారిగా కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చాడు. దీంతో అక్కడ క్షణాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.అయితే అప్రమత్తంగా ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చిన వ్యక్తి కూడా తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ప్రత్యక్షంగా సంఘటన చూసిన ప్రజలు అభిప్రాయపడ్డారు..

## వాడవా డలా వినాయకచవితి పండుగ

అమరావతి రాష్ట్రవ్యాప్తంగా వినాయకచవితి పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. వాడవా డలా చిన్నాపెద్ద తేడాలేకుండా వేడుకలను ఎంతో సంతోషంగా చేసుకుంటున్నారు.భిన్న రూపా ల్లో తీర్చిదిద్దిన గణపతి విగ్రహా లను మండపాల్లో ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో విశా ఖపట్నం నగరంలో వినూత్న మైన విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. సాధారణ వినాయక ప్రతిమలను మట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారుచేశారు. అయితే, బీచ్రోడ్డులోని గోకుల్ పార్క్ వద్ద రుద్రాక్షలతో రూపొందించిన వినాయకుడి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందుకోసం సుమారు కోటి రుద్రాక్షలను ఉపయోగించారు. యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో సీరాపు రాజు, ఆయన బృందం ఈ గణపయ్యను ఏర్పాటు చేయడం విశేషం.మరోవైపు పలు ఆకారా ల్లో వినాయక విగ్రహాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

## స్వేచ్ఛ ఊరికే వచ్చింది కాదు. ఎంపి ఈటల



హైదరాబాద్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్ర దాచేస్తే దాగేది కాదు. త్యాగాలతో కూడుకున్న తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించాలన్నది మన లక్ష్యం. త్యాగం చేసిన వారి గొప్పతనం ప్రతి విద్యార్థి, యువకుని గుండెల్లో ఉండాలని అన్నారు.

అందుకే ఆ త్యాగాల చరిత్ర ఎగ్జిబిషన్ ని ఈరోజు పెరేడ్ గ్రౌండ్లో దత్తాత్రేయ చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నాము. దేశమంతా మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఆగస్టు 15 సెప్టెంబర్ 1947 న ఎగరవేస్తే.. తెలంగాణలో మాత్రం ఆ జెండా కోసం అనేకమంది ప్రాణాలు త్యాగం చేసిన తర్వాత 17 సెప్టెంబర్ 1948 రోజున ఎగురవేసుకున్నాము. ఈరోజు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ ఊరికే వచ్చింది కాదు. అది కేవలం జెండా మాత్రమే కాదు, లక్షలాదిమంది భరతమాత ముద్దుబిడ్డలు ప్రాణ త్యాగాలు, కోట్లాదిమంది ప్రజల కష్టం. భరతమాత దాస్యశృంఖలాలు తెంచడానికి ఎంతోమంది నేలకొరిగారు. భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో కులానికి మతానికి ప్రాంతానికి సంబంధం లేకుండా కొట్లాడారు. - స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఉద్యమించారు. విలీనమా, విమోచనమా, విముక్తినా అనే చర్చ లేదు ఇది ముమ్మాటికి విముక్తినే. మనకు స్వేచ్ఛ ప్రసాదించిన రోజు. ఆనాడు వందేమాతరం అంటే జైల్లో పెట్టారు.. మూడు రంగుల జెండాను ఎత్తినందుకు పరకాలలో 26 మందిని చంపారు. ఒక పత్రిక పెట్టే స్వేచ్ఛ లేదు నిజాంకాలంలో. ఖాసిం రజ్వీ మన ఆడపిల్లల మీద చేసిన అఘాయిత్యాలు చెప్పనాలవి కావని అన్నారు. నిజాం అరాచకాలపై దాశరథి గారి లాంటి వారు పాట రాసినా..యాదిగిరి లాంటివారు పాడినా.. పత్రికలో రాసినా జైల్లో పెట్టారు, హత్య చేసినట్టు చరిత్ర చెబుతుంది. - నిర్మల్ దగ్గర ఒక రాంజీ గోండు నిజాం సైన్యం మీద చేసిన పోరాటానికి 1857 లో వారిని బంధించి ఒకే చెట్టుకు వెయ్యి మందిని ఉరివేశారని అన్నారు.

## ఎస్సై వేధిస్తున్నాడని కుటుంబం ఆందోళన

మహబూబ్ నగర్ ఎస్సై వేధిస్తున్నాడని పోలీస్టేషన్ ఎదుట పురుగుల మందు డబ్బాతో కుటుంబం ఆందోళనకు దిగింది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి ఎస్సై రవికుమార్ నుండి ప్రాణహాని ఉందని పోలీస్టేషన్ ఎదుట కుటుంబం మొత్తం పురుగుల మందు డబ్బాతో బైఠాయించారు. ఇంటి దారి, భూవివాదంలో కేసుకు సంబంధించిన ఆధారాలు పరిశీలించకుండానే తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుల ఆరోపణ. ఎస్సై బి. రవికుమార్ తమను అసభ్య పదజాలంతో దూషించారని బాధితుల ఆవేదన. పోలీస్టేషన్కు పిలిపించి తీవ్రంగా వేధిస్తున్నారని, దంతాలపల్లి మండలం తూర్పు తండా గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు గూగులోత్ రూప్సింగ్చ అయన కుటుంబ సభ్యులు ఆవేదన. తమకు ప్రాణహాని ఉందని రూప్సింగ్ కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేసారు. ఎస్సైపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

### హద్దులు మారి.. డివిజన్లు పెరిగి

### ఆరు ప్రాంతాల్లో పునర్విభజనకు ఆమోదముద్ర

అనంతపురం నగరపాలక సంస్థతో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు పురపాలికల్లో డివిజన్ల పెంపునకు ఆమోదముద్ర పడింది. తద్వారా గత రెండు నెలలుగా ఊరిస్తూ వచ్చిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది.అడ్డంకులు తొలగడంతో..2011 జనాభా లెక్కల ప్రకారం వార్డులను పునర్విభజన చేస్తూ గతంలోనే ప్రకటన ఇవ్వగా, దానిపై వైకాపా నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం దాన్ని కొట్టివేయడంతో తిరిగి డివిజన్ల పునర్విభజన చేపట్టి అభ్యంతరాలకు అవకాశం కల్పించారు. వాటిని పరిశీలించిన అనంతరం తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.కేసులు లేని వాటిలో పలు ప్రక్రియలు పూర్తి కాగా, కోర్టు కేసులు ఉన్న చోట్ల కొంత జాప్యం జరిగింది. ఇప్పుడు అడ్డంకులన్నీ తొలగిపోవడంతో అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా పురపాలక పరిపాలన శాఖ కసరత్తు చేపట్టింది. × కోర్టు కేసులు తొలగిపోవడంతో అనంతపురం నగరం, తాడిపత్రి, రాయదుర్గం, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి పురపాలికల్లో పెరిగిన వార్డులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు ప్రచురించాల్సి ఉంది. × కోర్టు కేసులు లేని హిందూపురం, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, పెనుకొండ, మడకశిరలో డివిజన్ల పునర్విభజనతో పాటు ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను సైతం ఇప్పటికే ప్రకటించారు. × వార్డుల పునర్విభజన చేయక ముందు ఉమ్మడి జిల్లాలోని 12 పురపాలికల్లో మొత్తం 378 వార్డులు ఉండగా, ప్రస్తుతం అవి 480కి చేరాయి. మొత్తంగా 102 వార్డులు పెరిగాయి.

## కొడుకు ఇంటిముందు తల్లిదండ్రుల ధర్నా

హైదరాబాద్ కన్న కొడుకు గెంటివేశాడని ఇంటిముందు తల్లిదండ్రులు ధర్నాకు దిగారు. మియాపూర్ ఆల్విన్ కాలనీలో ఇంటిముందు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. కొడుకు కోడలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. ఇంటి నుంచి బయటకు గెంటేసి ఇల్లు అమ్మకానికి పెడుతున్నారని ఫ్లెక్సీతో ధర్నా చేసారు.

# భార్య ముక్కు కొరికిన భర్త..



మంచిర్యాల కోటపల్లి: భార్యపై దాడి చేసిన భర్త.. అడ్డొచ్చిన భార్య ముక్కును కొరికిన ఘటన కోటపల్లి మండలంలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. కోటపల్లికి చెందిన మమతకు మల్లంపేటకు చెందిన మణిచందర్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత నాలుగేళ్లుగా అదనపు కట్నం కోసం మణిచందర్ తనను వేధిస్తున్నాడని మమత ఆరోపించినట్లు సమాచారం.ఈ క్రమంలో పది రోజుల క్రితం మమత పుట్టింటికి వెళ్లింది. సోమవారం అత్తగారింటికి వచ్చిన మణిచందర్.. మామపై దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో అడ్డుకోవడానికి ప్రయత్నించిన భార్య మమత ముక్కును మణిచందర్ బలంగా కొరికినట్లు పోలీసులు తెలిపారు.తీవ్రంగా గాయపడిన మమతను చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం

### సమస్యను పరిష్కరించండి

### కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక తెగిపోయింది.

మహబూబాబాద్ హెడ్ క్వార్టర్లు ఉన్న కాలనీ లో ఐదు రోజుల నుండి భగీరథ మంచినీటి సరఫరా చేయడం లేదు కురవి దగ్గర మెయిన్ పైప్ లీకేజీ ఉన్నందువలన వాటర్ సప్లై ఇవ్వలేకపోతున్నాం అంటున్నారు దాని రిపేరు దాదాపు ఐదు రోజులు కావస్తుంది కనీసం ఎన్ని రోజులు పడుతుంది. దీనిపై ఆధారపడి జీవించే ప్రజలు నీటితో ఎన్నో సమస్యలకు గురి అవుతున్నారు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు ప్రత్యామ్ ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదు గతంలో ఉన్న మున్సిపాలిటీ బావిలన్నీ రద్దు చేశారు ఇప్పుడు ఆ నీరు కూడా రావడం లేదు ఎవరు దీనికి బాధ్యులు, జిల్లా హెడ్ పోటర్లను ఇలాంటి నీటి సమస్య ఉంటే గ్రామీణ ప్రాంతంలో ఎలా ఉంటుందో అర్థమవుతుంది పండగపూట పస్తులు వినాయక చవితి పండుగ రోజు హాస్టల్ నుండి విద్యార్థులు బంధువులు తమ తమ గృహాలకు చేరి ఉన్నారు. ఆరోజు కూడా నీటి సరఫరా లేక వచ్చిన బంధువులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు మరి నీరు ఎలా వస్తుంది ప్రజలు రోడ్డుకి పరిస్థితి నెలకొన్నది. ప్రత్యాన ఏర్పాటు మున్సిపల్ కమిషనర్ అన్ని కాలనీలకు నీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలి కానీ నిమ్మకు నీరు ఎత్తినట్లుగా నీటిని పంపించకుండా సరఫరా చేయకుండా నాకు ఏమీ తెలియదు అన్నట్లుగా ఉంటే ప్రజలు ఎలా జీవితం గడపాలి ఆ నీటిపై ఆధారపడి కూలి నాలి చేసుకొని జీవించే ప్రజలు నీరు లేక బిక్కుబిక్కుమంటూ జీవితాలు గడుపుతున్నారు ఇకనైనా అధికారులు స్పందించి నీటి సరఫరా చేసే విధంగా ప్రయత్నాలు చేస్తారని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు

## జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం2025

### ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

### 12 విభాగాల్లో పురస్కారాలురూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు

### సెప్టెంబరు 28లోగా దరఖాస్తులు

### రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్

విజయవాడ, సెప్టెంబరు 16:జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా కింది చిరునామాకు పంపించాలని ఆయన సూచించారు. డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ,2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్,విజయవాడ ? 520013.కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలుకింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించ కుండా,ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం 2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు 3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డుదరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు.

1. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.2 లక్షలు,అర్హతలు:జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డుముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు,మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డుఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష

## మధ్యాహ్న భోజన కార్మికుల కడుపు కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### వెంటనే పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలి:

కోటపెల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఆకలి తీరుస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికుల పట్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని భారత రాష్ట్ర సమితి (ఃఖీూ) పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.గత కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన మెటీరియల్ బిల్లులు, గుడ్ల బిల్లులు మరియు వంట కార్మికులకు ఇవ్వాల్సిన గౌరవ వేతనాలు విడుదల చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. పసిపిల్లలు ఆకలితో అలమటించకూడదన్న మానవతా దృక్పథంతో కార్మికులు బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరీ వండిపెడుతున్నారు.నిత్యావసర సరుకులు, నూనె, కూరగాయలు, గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, బిల్లులు ఇవ్వకుండా వారిని అప్పులపాలు చేయడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఃఖీూ పార్టీ ప్రశ్నిస్తోంది.ఃఖీూ పార్టీ ప్రధాన డిమాండ్లు:పెండింగ్ బిల్లుల విడుదల: కోటపెల్లి మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను వెంటనే వడ్డీతో సహా విడుదల చేయాలి.బకాయి వేతనాలు: వంట కార్మికులకు రావాల్సిన నెలల తరబడి గౌరవ వేతనాల బకాయిలను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలి.గ్రీన్ ఛానెల్ అమలు: ప్రతి నెలా 5వ తేదీ లోపు బిల్లులు, వేతనాలు నేరుగా అందేలా 'గ్రీన్ ఛానెల్' విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి.వంట ఖర్చుల పెంపు: ప్రస్తుత ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ చార్జీలు, కోడిగుడ్ల బిల్లులను పెంచాలి.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కోటపెల్లి మండల మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించకపోతే, ఃఖీూ పార్టీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం (ఓఇూ) ఎదుట కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ,

# 20 న బాసర లో ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవము



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 16: 20 న బాసర ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవము ఆదివారం రోజు న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానము , సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు శివశక్తి కూచిపూడి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు జివిస్ వాసు, సమయతి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ మరియు భూదేవి నృత్య నికేతన్ అధ్యక్షులు రవి నాట్య గురువులకు విశిష్ట సాంస్కృతిక సేవా పురస్కారం అందజేయనున్నట్లు మరియు వారి శిష్య బృందం చే నృత్య ప్రదర్శన నిర్వహించినునట్లు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులుశివశ్రీ నిర్మల అంబికా నాథ శర్మ సంధ్య తెలిపారు.

20 న బాసర ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవము

శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవము ఆదివారం రోజు న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ,గణపతి,నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానము , సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు శివశక్తి కూచిపూడి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు జివిస్ వాసు, సమయతి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ మరియు భూదేవి నృత్య నికేతన్ అధ్యక్షులు రవి నాట్య గురువులకు విశిష్ట సాంస్కృతిక సేవా పురస్కారం అందజేయనున్నట్లు మరియు వారి శిష్య బృందంచే నృత్య ప్రదర్శన నిర్వహించినునట్లు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికా నాథ శర్మ సంధ్య తెలిపారు.

# తిలక్ నగర్ లో న్యూ ఎంజాయ్ కేఫ్ ఆవరణలో ఘనంగా గణపతి ఉత్సవాలు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 16():అంబర్పేట నియోజకవర్గం లోని తిలక్ నగర్ లో గల న్యూ ఎంజాయ్ కేఫ్ ఆవరణలో గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు బుధవారం పగడాల చందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ మేడి ప్రసాద్ గాడి పల్లి నవీన్ అన్నవ్ గాడి పెల్లి శంకర్ ప్రదీప్ రావు సాయిని మూర్తి నవీన్ తో పాటు చందు మిత్రబృందం శేఖర్ తిరుపతి నవీన్ సుశీల్ రాకేష్ ప్రసాద్ వినోద్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# తిలక్ నగర్ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా సాయిని మూర్తి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 16:అంబర్ పేట నియోజకవర్గం, తిలక్ నగర్ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా సాయిని మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు వర్కాల కృష్ణ ఆయన నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సాయిని మూర్తి మాట్లాడుతూ.. తిలక్ నగర్ డివిజన్లో పద్మశాలి కులస్తులను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఐక్యతకు కృషి చేస్తా అన్నారు. విస్తృతంగా సభ్యత్వ నమోదు కూడా చేస్తానని తెలిపారు.

# కాలువలో దూకిన వ్యక్తిని రక్షించిన గవర్నర్ పేట సీఐ బాల మురళీకృష్ణ



బందర్ లాకులు వద్ద కాలవలోకి దూకిన గుర్తు తెలియని వ్యక్తి సమాచారం అందుకున్న గవర్నర్ పేట సీఐ బాలమురళీకృష్ణ బృందం వెంటనే సంఘటన ప్రాంతానికి వెళ్లి రిస్కీ టీంతో రాఘవయ్య పార్క్ బందర్ లాకుల వద్ద గుర్తు తెలియని వ్యక్తి కాలవలో కొట్టుకుపోతున్న సందర్భంలో సీఐ బాలమురళీకృష్ణ ఆ వ్యక్తిని ప్రాణాలతో రక్షించే ప్రయత్నం చేసి సురక్షితంగా కాలవలోంచి బయటకు తీసుకు వచ్చిన ఘటన బుధవారం చోటుచేసుకుంది.గవర్నర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాఘవ య పార్కు వద్ద నుండి గుర్తు తెలియని వ్యక్తి బందరు లాకులు కాలవలో దూకగా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందింది. ఆ సమాచారం చెప్పిన వెంటనే గవర్నర్పేట సీఐ బి బాలమురళీకృష్ణ తన సిబ్బందితో వెళ్లి రెస్క్యూ చేసి కాలువలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడడం జరిగింది సిఐ తో పాటు సిఐ గారి డ్రైవర్ విజయ్, విక్రమ్ కాలువలోకి దూకి కొట్టుకుపోతున్న వ్యక్తిని తాడు సహాయంతో పట్టుకొని బయటికి తీసుకురావడం జరిగింది కాలువలో కొట్టుకుపోతున్న వ్యక్తిని ప్రాణాలతో రక్షించడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్పేట సీఐ బాలమురళీకృష్ణ విజయ్, విక్రమ్ ను పలువురు అభినందించారు

# ధరల దూకుడు.. తెలంగాణ కొత్త 'రికార్డు'

## (హెచ్.ప్రతాప్)

ధరలు పెరగడం కొత్త విషయం కాదు. కానీ ఒకప్పుడు ధరలు తగ్గి ఉపశమనం ఇచ్చిన తెలంగాణలో ఇప్పుడు ద్రవ్యోల్బణం వరుసగా పెరిగి కొత్త స్థాయికి చేరడం మాత్రం ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన సంకేతం. ఆగస్టు 2026లో తెలంగాణలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.27 శాతానికి చేరింది. దేశవ్యాప్తంగా నమోదైన 4.82 శాతంతో పోలిస్తే ఇది 1.45 శాతం పాయింట్లు అధికం. జనాభా 50 లక్షలకు పైబడిన రాష్ట్రాలను పరిశీలిస్తే తెలంగాణలోనే అత్యధిక ద్రవ్యోల్బణం నమోదైంది.

తమిళనాడులో 5.92 శాతం, మధ్యప్రదేశ్‌లో 5.55 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 5.53 శాతం, ఒడిశాలో 5.52 శాతం నమోదయ్యాయి.

ఇందులో మరింత ఆందోళన కలిగించే అంశం గ్రామీణ ప్రాంతాల పరిస్థితి. తెలంగాణ గ్రామీణ ద్రవ్యోల్బణం 6.70 శాతం, పట్టణ ద్రవ్యోల్బణం 5.88 శాతంగా నమోదయ్యాయి. అంటే గ్రామీణ కుటుంబాలపై ధరల ఒత్తిడి పట్టణ కుటుంబాల కంటే ఎక్కువగా ఉంది. జాతీయ స్థాయిలో గ్రామీణ ద్రవ్యోల్బణం 5.23 శాతం, పట్టణ ద్రవ్యోల్బణం 4.31 శాతంగా ఉన్నాయి.

ఈ పరిణామం ఏడాది క్రితం పరిస్థితికి పూర్తిగా భిన్నం. 2025 జూన్‌లో తెలంగాణ సంయుక్త ద్రవ్యోల్బణం −0.93 శాతంగా నమోదైంది. ఆ సమయంలో ఆహార ధరల తగ్గుదల ప్రధాన కారణాల్లో ఒకటి. ఇప్పుడు మాత్రం పరిస్థితి తిరగబడింది. 2026 ఏప్రిల్‌లో 5.81 శాతం, మేలో 6.15 శాతం, జూన్‌లో 6.36 శాతం, జూలైలో 6.32 శాతం, ఆగస్టులో 6.27 శాతంగా నమోదవడం ధరల ఒత్తిడి తాత్కాలిక పరిణామం కాదనే సంకేతాన్ని ఇస్తోంది.

దేశవ్యాప్తంగా ఆగస్టులో ఆహార ద్రవ్యోల్బణం 5.95 శాతానికి చేరింది. ఉల్లి, వెల్లుల్లి, అల్లం వంటి కొన్ని కీలక ఆహార పదార్థాల ధరలు గణనీయంగా పెరిగాయి. అదే సమయంలో టమాటా, బంగాళాదుంప వంటి కొన్ని కూరగాయల ధరలు తగ్గడం కూడా గమనించాలి. కాబట్టి ప్రతి వస్తువు ధర ఒకే స్థాయిలో పెరిగిందని భావించడం సరికాదు.

ధరల పెరుగుదల సామాన్య కుటుంబాల నెలవారీ బడ్జెట్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆహారం, రవాణా, విద్య, ఆరోగ్యం వంటి ఖర్చులు పెరిగితే అందుబాటులో ఉండే ఆదాయం తగ్గుతుంది. అందువల్ల ధరలపై నిరంతర పర్యవేక్షణ, సరఫరా వ్యవస్థలో ముందస్తు చర్యలు, అవసరమైన వస్తువుల లభ్యతను మెరుగుపరచడం కీలకం.


2025లో ధరలు తగ్గాయని ఊపిరి పీల్చుకున్న తెలంగాణకు, 2026లో ధరల దూకుడు మరో పాఠం చెబుతోంది---ద్రవ్యోల్బణం తగ్గడం మాత్రమే కాదు, అది ఎందుకు పెరుగుతోందో ముందుగానే గుర్తించడం కూడా ఆర్థిక నిర్వహణలో అత్యంత కీలకం.

# మట్టి గణపతులు తయారు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ఇవ్వాలి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఖహైద్రాబాద్ సెప్టెంబర్ 16:మట్టి గణపతులు తయారు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ఇవ్వాల ని వారసింగూడకు చెందిన ఎకొఫ్రెండ్లి గణపతి తయారీ ఫైనల్ ఇయర్ యంబిబీయస్ స్టూడెంట్ అఖిల లక్ష్మి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, మట్టి గణపతి పూజించడం వల్ల తిరిగి నీటిలో వేయడం వల్ల, ఆ మట్టి తిరిగి చెట్లకు ఉపయోగం,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగుల వల్ల నిమంజనం చేసిన నీటిలో ఉన్న చేపలకు హాని, 60 నుండి 70 పీట్ల గణపతులు ట్యాంక్ బండ్ ఒడ్డున వేయడం, వాటికీ సంబందించిన ఇనుము కోసం తొక్కడం జరుగుతుంది, హిందూహేతర సంబందికులు, నాస్తికులు వారికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకుంటారని అఖిల లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.

# పంతాలకు పోయి పదోన్నతులు కోల్పోవద్దు: డీజీపీ సీ.వీ.ఆనంద్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ సెప్టెంబర్ 16:రాష్ట్రవ్యాప్తంగా 1991, 1995, 1996 బ్యాచ్లకు చెందిన 37 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు రావాల్సి ఉండగా కొందరు అధికారులు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలంగా పదోన్నతుల ప్రక్రియ పెండింగ్లో ఉంది. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ చొరవ తీసుకుని డీజీపీ కార్యాలయంలో ఆయా బ్యాచ్ల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పంతాలకు పోయి పదోన్నతులు ? 1991, 1995, 1996 డీఎస్పీలకు డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. పదోన్నతుల విషయంలో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు తాను చొరవ తీసుకుంటానని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

కోర్టు కేసుల కారణంగా పదోన్నతుల ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతోందని ఈ సందర్భంగా డీజీపీ వివరించారు. కేసులను కొనసాగించడం వల్ల అధికారులు నష్టపోవద్దని సూచించారు. సమస్య పరిష్కారం కోసం తాను ముందుండి ప్రయత్నిస్తానని, అందరూ సహకరిస్తే త్వరగా పదోన్నతులు కల్పించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 37 అదనపు ఎస్పీ ఖాళీలకు వెంటనే పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డీజీపీతో సమావేశం అనంతరం వరంగల్ జోన్కు చెందిన 1991, 1995, 1996 బ్యాచ్ల అధికారులు కోర్టులో దాఖలు చేసిన కేసులను ఉపసంహరించుకుంటున్నట్లు డీజీపీకి అందించారు. హైదరాబాద్ సిటీకి చెందిన ఆయా బ్యాచ్ల అధికారులు కూడా కేసుల ఉపసంహరణకు సుముఖత వ్యక్తం చేశారు. దీంతో డీజీపీ చొరవతో సమస్య పరిష్కారం దిశగా కదలిక రావడంపై అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# వివేకా హత్య కేసు

# నిందితుల డిశ్చార్జ్ పిటిషన్ల కొట్టివేత

హైదరాబాద్ : మాజీ మంత్రి 'వివేకానందరెడ్డి హత్య కేసు' నిందితులకు సీబీఐ కోర్టులో చుక్కెదురయింది. నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు నాంపల్లిలోని సీబీఐ కోర్టు తిరుస్కరించింది. ఏ1 గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్రెడ్డి, ఏ6 ఉదయ్ డిశ్చార్జ్ పిటిషన్లు సీబీఐ కోర్టు తిరుస్కరించింది. పిటిషన్లకు విచారణ అర్హత లేదని నాంపల్లి సీబీఐ కోర్టు వ్యాఖ్యానించింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్పల్లిలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహణ




**కూకట్పల్లి (ప్రజాబలం ) సెప్టెంబర్ 16:** కూకట్పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈకో క్లబ్ డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఓజోన్ పొర ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. కరుణాకర్ మాట్లాడుతూ, భూమిపై జీవరాశుల మనుగడకు ఓజోన్ పొర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. సూర్యుని నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత (యువ ) కిరణాలను ఓజోన్ పొర గ్రహించి భూమిపై ఉన్న మానవులు, జంతువులు, మొక్కలు తదితర జీవరాశులను రక్షిస్తుందని వివరించారు. ఓజోన్ పొర పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాలు లేదా పర్యావరణ సంస్థల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణహిత చర్యలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ టి. ఉత్తర ఫాల్గుణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఓజోన్ పొర క్షీణతకు దారితీసే కారణాలను వివరించారు. కొన్ని రసాయన పదార్థాల అధిక వినియోగం, పర్యావరణ కాలుష్యం వంటి అంశాలు వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఓజోన్ పొర క్షీణత వల్ల భూమిపై అతినీలలోహిత కిరణాల ప్రభావం పెరిగి మానవ ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థలు, జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశం ఉందని వివరించారు. విద్యార్థులు ఓజోన్ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, సమాజంలో కూడా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె సూచించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలను పెంచడం, కాలుష్య నియంత్రణ చర్యలకు సహకరించడం, ప్రకృతి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, ఓజోన్ పొర పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఓజోన్ పొర ప్రాముఖ్యత, ఓజోన్ క్షీణతకు కారణాలు, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ ఓజోన్ పొరను రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ వివిధ రకాల పోస్టర్లను రూపొందించి ప్రదర్శించారు. పోస్టర్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించడంతో పాటు, ఓజోన్ పరిరక్షణపై తమకు ఉన్న అవగాహనను ఇతర విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.
ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యత, ప్రకృతి పరిరక్షణ మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన మరింత పెంపొందింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ. గోపాల్, సాయి కొండలు, శ్రావణి, సౌజన్యతో పాటు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ అభిమాని అంత్యక్రియల్లో పాల్గొన్న సండ్ర



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 16:** బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందిన బీఆర్ఎస్ అభిమాని బన్నే మణికంఠ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజార్ గ్రామానికి చెందిన మణికంఠ కొంతకాలంగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు.
కేటీఆర్‌తో మాట్లాడాలన్న తన కోరికను మణికంఠ ఇటీవల వ్యక్తం చేయగా, సండ్ర వెంకట వీరయ్య చొరవతో ఆయనకు కేటీఆర్‌తో వీడియో కాల్ ద్వారా మాట్లాడే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత కొద్ది రోజులకే మణికంఠ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు విషాదంలో మునిగిపోయారు.
మణికంఠ అంత్యక్రియల్లో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య ఆయన మృతదేహానికి నివాళు లర్పించారు. తన అభిమాని మృతితో భావోద్వేగానికి గురైన ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మణికంఠ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ చక్కిలాల మోహన్‌రావు, గ్రామ అధ్యక్షుడు మరకాల చంటి, సీనియర్ నాయకులు యలమర్తి శ్రీను, యలమర్తి రాంబాబు, మరకాల వెంకీ, ఇమ్మడి వెంకటేశ్వరరావు, రొంటి రాము, తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళా, బాలల భద్రతపై శక్తి టీమ్ అవగాహన

**శక్తి యాప్, మహిళా బాలల రక్షణ హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన.**
**- గుడ్ టచ్?బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన.**
**- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థకు దూరంగా ఉండాలని సూచన.**
**- క్రమశిక్షణ, నైతిక విలువలు, విద్యతో ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపు.**

తిరుపతి, సెప్టెంబర్16: తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల భద్రత, బాలల హక్కులు మరియు మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శక్తి టీమ్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్‌లోని కుమార్ ఈఎం హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్, 112 అత్యవసర పోలీస్ సహాయం, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ తదితర ఫిర్యాదు, సహాయ మార్గాలపై అవగాహన కల్పించారు. అలాగే గుడ్ టచ్?బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై వివరించారు. తమకు లేదా తోటి విద్యార్థులకు ఏదైనా ఇబ్బంది, వేధింపులు లేదా ప్రమాదకర పరిస్థితి ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, నైతిక విలువలను పాటించి, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి ప్రవర్తనను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని శక్తి టీమ్ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు, బాలల రక్షణకు 1098కు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు లేదా సైబర్ నేరాలకు 1930కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.



# సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 16:** సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పలు అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లో సంబంధిత ఉన్నతాధికారులను కలిశారు.
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ (జవీణ) శ్రీమతి టి.కె. శ్రీదేవి, ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టియానచౌట్‌లను ఉబ్ ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం సమర్పించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులతో స్వయంగా చర్చించి వివరించారు.





మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సత్తుపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, రిహాన బేగం తదితరులు పాల్గొన్నారు.

### నివాసం పేరుతో ఒప్పందాలు.. ఆపై వాణిజ్య కార్యకలాపాలా?
### ఆశ్రయ్ మెడోస్‌లో నిబంధనల ఉల్లంఘనలపై వాసుల ఫిర్యాదు..
### ప్రశ్నిస్తే బెదిరింపుల ఆరోపణలు

నిర్మాణ సమయంలో నివాస భవనాలుగా పేర్కొని ఒప్పందాలు చేసుకుని, నిర్మాణం పూర్తయిన తర్వాత అదే భవనాలను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని అమీర్‌పేట్ ధర్మకరం రోడ్డులోని ఆశ్రయ్ మెడోస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరోపించింది. అపార్ట్‌మెంట్ పరిధిలో జరుగుతున్న వాణిజ్య కార్యకలాపాలపై ప్రశ్నిస్తున్న నివాసితులను కొందరు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. ఆశ్రయ్ మెడోస్ నిర్మాణ సమయంలో భవనాలను పూర్తిగా నివాస అవసరాలకే వినియోగిస్తామని సంబంధిత వ్యక్తులు ఎంవోయూ ద్వారా హామీ ఇచ్చారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆ హామీ ఆధారంగానే పలువురు కుటుంబాలు అక్కడ నివాసాలు కొనుగోలు చేసి ఉంటున్నాయని పేర్కొన్నారు. అయితే నిర్మాణం పూర్తయిన అనంతరం కొన్ని భవనాల్లో నివాస అవసరాలకు భిన్నంగా వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అపార్ట్‌మెంట్ ప్రాంగణంలోకి వాణిజ్య కార్యకలాపాల కోసం బయట వ్యక్తుల రాకపోకలు పెరగడంతో అక్కడ నివసిస్తున్న కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాసులు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు నివసించే ప్రాంతాల్లో వాణిజ్య కార్యకలాపాలు కొనసాగడం వల్ల భద్రతాపరమైన ఆందోళనలు ఏర్పడుతున్నాయని చెప్పారు. వాణిజ్య భవనాలకు వచ్చే సంబంధిత వ్యక్తులు తమపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. నివాసితుల భద్రత, ప్రశాంతతకు భంగం కలిగించే పరిస్థితులు ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత సమస్యపై తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తున్న భవనాలకు సంబంధిత అనుమతులు ఉన్నాయా? నిర్మాణ అనుమతులు ఏ ప్రయోజనం కోసం మంజూరయ్యాయి అనే అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అసోసియేషన్ కోరింది. నిర్మాణ అనుమతులు, భవనాల వినియోగానికి సంబంధించిన పత్రాలు, ఎంవోయూలు, ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. నివాస అవసరాల కోసం అనుమతులు పొందిన భవనాలను నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. అదే సమయంలో వాణిజ్య కార్యకలాపాల పేరుతో నివాసితులను బెదిరిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపైనా అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా, భవనాల వినియోగం అనుమతులకు అనుగుణంగా ఉండేలా సంబంధిత శాఖలు పర్యవేక్షించాలని వాసులు కోరుతున్నారు. సమస్యను కేవలం అపార్ట్‌మెంట్ అంతర్గత వివాదంగా కాకుండా భవన వినియోగ నిబంధనలు, నివాసితుల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించి తక్షణమే విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ ఫిర్యాదుపై అధికారులు స్పందించి వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# చెక్ పవర్ నిలుపుదలపై హైకోర్టు స్టే




జహీరాబాద్, సెప్టెంబరు 16 ప్రజాబలం ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం గుంజోటి సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. సర్పంచ్ చెక్ పవర్‌ను నెల రోజులపాటు నిలిపివేస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులపై న్యాయస్థానం మధ్యంతర స్టే విధించింది. అక్టోబరు 6, 2026 వరకు గ్రామాభివృద్ధి పనుల్లో కలెక్టర్ జోక్యం చేసుకోరాదని ఆదేశించింది.

ఫిర్యాదుతో ఉత్తర్వులు..

గుంజోటి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్డు పనుల బిల్లుల చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయంటూ కొందరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. సర్పంచ్ చెక్ పవర్‌ను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

హైకోర్టును ఆశ్రయించిన సర్పంచ్

కలెక్టర్ ఉత్తర్వులు పంచాయతీరాజ్ చట్టంతో పాటు రాజ్యాంగ హక్కులకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొంటూ సర్పంచ్ తరఫున న్యాయవాది ఏ. సంతోష్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎలాంటి సమగ్ర విచారణ లేకుండానే ఏకపక్షంగా చెక్ పవర్‌ను నిలిపివేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.


అక్టోబరు 6 వరకు జోక్యం వద్దు

పిటిషన్‌ను విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు.. కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించారు. అక్టోబరు 6 వరకు గుంజోటి గ్రామాభివృద్ధి పనుల్లో కలెక్టర్ జోక్యం చేసుకోరాదని ఆదేశించారు.

### ధర్మమే గెలిచింది: సర్పంచ్

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. తాము పారదర్శకంగా పనిచేస్తున్నప్పటికీ ప్రత్యర్థులు తప్పుడు ఫిర్యాదులు చేసి అధికారులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. చివరకు ధర్మమే గెలిచిందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు జరిగినా ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.

## వినాయకుడి పూజల్లో పాల్గొని. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన.. బండి రమేష్



కూకట్పల్లి (ప్రజాబలం ) సెప్టెంబర్ 16: మూసాపేట్ డివిజన్‌లో తూము రజనీకాంత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్  బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, తూము సంతోష్, ఎల్లారావు, సతీష్ గౌడ్, కర్రెమ్మ, ఇజాజ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడికి మాణిక్ ప్రభు విద్యార్థుల పూజలు



జహీరాబాద్, సెప్టెంబర్ 16 ప్రజాబలం ప్రతినిధి: జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్ శ్రీ మార్కండేశ్వర పర్యావరణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవన్‌లో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడికి మాణిక్ ప్రభు పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన గణనాథుడిని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు బండి వెంకట్, సాంస్కృతిక కార్యదర్శి మరెల్లి మధు, మాణిక్ ప్రభు పాఠశాల వ్యవస్థాపకుడు మరెల్లి వెంకటయ్య, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పండుగలను నిర్వహించాలని వారు సూచించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ స్పృహను పెంపొందించడం అవసరమన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పోషణ మాస ఉత్సవాలు

### చంద్రుపట్లలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు..

### పోషకాహారం, రక్తహీనత నివారణపై అవగాహన

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 16:కల్లూరు మండలం చంద్రుపట్ల సెక్టార్ పరిధిలో పోషణ మాస ఉత్సవాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చంద్రుపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాల వేడుకలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా పౌష్టికాహార ప్రాధాన్యతను చాటిచెప్పారు.






జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి ఏ. ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, మహిళలకు పోషకాహారం, రక్తహీనత నివారణ, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, ఐరన్, ప్రోటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. సీడీపీఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీహెచ్ఈడబ్ల్యూ--ఖమ్మం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఎస్.డీ. సమ్రీన్ పీసీపీఎన్‌డీటీ చట్టం, బేటీ బచావో--బేటీ పడావో కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లల ప్రాముఖ్యత, బాలికల విద్య, భద్రత, సమగ్ర అభివృద్ధి అంశాలను వివరించారు. చంద్రుపట్ల హైస్కూల్ బాలికలకు మాసిక ధర్మ పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గర్భిణీ మహిళలకు మహిళా హెల్ప్‌లైన్ 181, శక్తి సదన్ వంటి మహిళా సహాయక సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుజాత, కల్యాణి, ఏపీ శ్రీనివాసరావు, సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు, లక్ష్మి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు సీతారాములు, రవి, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, పద్మ, మంగమణి, యశోద, అంగన్వాడీ సిబ్బంది, ఆయాలు, తల్లులు, పిల్లలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గా డాక్టర్ సీతరామరాజు నియామకం.



జహీరాబాద్ సెప్టెంబర్ 16 ప్రజాబలం ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గా డాక్టర్ జె.సీతారామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితా దేవి వద్ద రిపోర్ట్ చేయడం జరిగింది. ఇంతకు ముందు మొగుడం పల్లి మండల కేంద్రం లో, నారాయణ్ ఖేడ్ లలో వైద్యాధికారి గా విధులు నిర్వర్తించి, మంచిర్యాల కు ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. ప్రస్తుతం అక్కడి నుండి జహీరాబాద్ డివిజన్ కు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గా బదిలీ పై నియమితులు అయ్యారు. ఈ సందర్బంగా జె సీతారామ రాజు మాట్లాడుతూ తన పరిధిలోని ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది హాజరు పై దృష్టి పెడతానని, మందుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని, వైద్య సేవల నిర్వహణ పై క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తానని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చెప్పడతామని అన్నారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గా నియమితులైన డాక్టర్ సీతారామ రాజు ను అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## షహనాజ్ బేగంకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్




హైదరాబాద్ లోని సనత్ నగర్, డీఎస్ఎం కాలనీకి చెందిన షహనాజ్ బేగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీ హెచ్ డీ పట్టాను అందుకున్నారు. ఓయూ క్యాంపస్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో, రాష్ట్ర గవర్నర్ మరియు ఓయూ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన జరిగిన 85వ స్నాతకోత్సవ సభలో, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఫతే నగర్ నివాసి మహ్మద్ హుస్సేన్, ఖాజాబీల కూతురైనా షహనాజ్ బేగం, వారి ప్రోత్సాహంతో బాల్యం నుండే విద్యలో తన ప్రతిభను చూపుతూ వచ్చారు. గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఖాజా విజారత్ అలీతో ఆమె వివాహం జరిగింది. ఆ తర్వాత కూడా మరింత పట్టుదలతో, తన భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యలో షహనాజ్ బేగం తన సత్తాను చాటి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సెక్యూరిటీ యూసింగ్ హెమోమార్ఫిక్ ఎన్క్రిప్షన్ లో డాక్టరెట్ సాధించారు. షహనాజ్ బేగం డాక్టరెట్ పట్టాను పొందడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక నిమజ్జనానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితెరాజన్న

సిరిసిల్ల వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పలు శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు.  ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని కోరారు.  అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలనువిజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ అధికారులు సేవలు అందించాలని, పారిశుధ్య పనులు చేయించాలని, క్రేన్లు అందుబాటులో పెట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రాచారి, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, జిల్లా వైద్యాధికారి ఏంజెలాక్రైస్ట్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య , తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## విష్ణుమూర్తి నాబి నుంచి సృష్టి పుట్టినట్లుగా గణపయ్య

ఫిలింనగర్‌లోని ఎమ్మార్సీ కాలనీలో ఫైర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. ఆదిశేషుడిపై సేద తీరుతున్న శ్రీ మహావిష్ణువు, ఆయన కాళ్లు నొక్కుతున్న లక్ష్మీ దేవి, విష్ణుమూర్తి నాబి  నుంచి బయటికి వచ్చిన బ్రహ్మ కమలంపై గణపతిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. ఫైర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధి జ్యోతి స్వరూప్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి వినాయకుడు ఎక్కడా లేదని ప్రత్యేకంగా తాము స్కెచ్ గీయించి మరీ కాటేదాన్‌లో తయారు చేయించినట్లు వెల్లడించారు. దీనికి తోడు మండపంలో దశావతరాల పెయింటింగ్స్, పై భాగంలో రామాయణ ఇతిహాసాలను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా  మండపం ముందు 12 అడుగులకు పైగా ఎత్తున ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిమను కూడా ఏర్పాటు చేశారు.

## తెలంగాణ స్పీకర్ ఆదేశాల మేరకు ఎస్టి భవనానికి300 గజాల స్థలం, పెద్దల సమక్షంలో కేటాయించినగ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లోసందర్భం నిన్న బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అనే మాటకు సమాధానం ఇస్తూ గ్రామ గ్రామంలో ఇందిరమ్మఇల్లు గ్రామాల్లో సిసి రోడ్లు గాని కాంపౌండ్ వాళ్ళు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎస్సీలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మర్పల్లి మండలఎస్టీ సెల్ అధ్యక్షులు గుర్రం గట్టు తండా సర్పంచ్ రాజు



తెలిపారుద్వాక్రాబిల్డింగ్ గాని స్కూల్స్ తెలంగాణ రాష్ట్రంలో ఇండికేటర్ స్కూల్స్ గడిచిన మూడేళ్లలో గిరిజన సోదరులకు అత్యంత బడ్జెట్ కేటాయిస్తూ గ్రామాలకు కావలసిన సదుపాయాలు మర్పల్లి మండల కేంద్రంలో బంజారా కావలసిన బంజారా భవన్ గురించి 300 గజాల తెలంగాణ శాసనసభ స్పీకర్ గారి ఆదేశాల మేరకు మర్పల్లి మండల సర్పంచ్ రామేశ్వర్ మరియు కాంగ్రెస్ పార్టీ ,నాయకులు రవీందర్ ,మండల పార్టీ అధ్యక్షులు సురేష్ అన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్ ,వారి సమక్షంలో ఈ స్థలాన్ని బంజారా భవన్ గురించి కేటాయించడం జరిగింది . అంతేకాక గిరిజనులకు ఇంకా కావలసిన సదుపాయాలు ఇంకా ఏమైనా ఉన్న రేపు భవనం కట్టుకోవడానికి ప్రభుత్వం తరపున సాయం చేయడానికి స్పీకర్ ముందుంటామని హామీ ఇచ్చాడు ఇవ్వడం జరిగింది అట్లాగే ప్రభుత్వం తరపున ఉచిత విద్యుత్తు గ్యాస్ సబ్సిడీ ఫ్రీ బస్సు పెన్షన్ గాని రైతు రైతు రుణమాఫీ గాని ఇవన్నీ కేవలం మూడు సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయడం జరిగింది జరిగిందని గ్రామ సర్పంచులు గ్రామ సర్పంచులు ఫేమిలీ బై రమేష్ పవర్ , రాజు నాయక్ , పట్లూర్ గ్రామ సర్పంచ్ పరశురాం ,లక్కీ రామ్ రాథోడ్ , అన్నారు

ఈ కార్యక్రమానికి ఆయా తాండా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు

ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ అన్నగారు ,సుభాష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గదినకర్ , గోపాల్ ,చంద్రనాయక్ ,తదితరులు పాల్గొన్నారు పాండు నాయక ఉపసర్పంచ్ సంతోష్ ఆయా గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజీవ్ నగర్ లంబాడి తండా భూ సమస్యలను పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

### 50 ఏళ్లుగా నివాసం ఉంటున్న గిరిజనుల సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

### అధికారులతో కలిసి భూముల వివాదానికి సంబంధించిన వివరాల సేకరణ

### సింగరేణి సీఎండీకి లేఖ రాస్తాం : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 16, ప్రజాబలం ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీలోని రాజీవ్ నగర్ లంబాడి తండాను భారత జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ బుధవారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఉన్నతాధికారులతో కలిసి



తండాలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు, భూములకు సంబంధించిన వివాదాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి 8 ఇంక్లైన్ కాలనీ పరిధిలో కొన్ని కేసులు కమిషన్ దృష్టికి వచ్చాయని, వాటికి సంబంధించి ఇప్పటికే సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయా కేసులపై మరింత స్పష్టత కోసం నేడు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించామని, రాజీవ్ నగర్ లంబాడి తండాలో ప్రజలు సుమారు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న భూములకు సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో భూముల పరిస్థితి, ప్రజల సమస్యలు, సంబంధిత అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు చెప్పారు. సింగరేణి సంస్థకు పెద్ద ఎత్తున భూములు ఉన్నాయని, అవసరం లేకుండా వ్యక్తులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఈ భూముల సమస్యకు సంబంధించి సింగరేణి సంస్థ సీఎండీకి లేఖ రాసి, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ఒక ప్రాంతంలో 12 సంవత్సరాలుగా నివాసం ఉంటే హక్కులు పొందే అంశానికి సంబంధించి చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించి భూముల రికార్డులు, హక్కులు, ఇతర చట్టపరమైన అంశాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రాజీవ్ నగర్ లంబాడి తండా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో (అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్) అరుణ శ్రీ జిల్లా, రెవెన్యూ, సింగరేణి,జిల్లా అధికారులు ,తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి/గోదావరిఖని, సెప్టెంబర్-16, ప్రజాబలం ప్రతినిధి:** గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు ప్రిన్సిపాల్ సంజీవ్ అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి పాల్గొని మాట్లాడారు. తాను కూడా ఈ కళాశాలలోనే చదువుకుని ఈరోజు ఒక నగర ప్రథమ పౌరుడిగా ప్రజా సేవలో ఉన్నందుకు గర్వపడుతున్నట్టు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకర్షించారు. ఎమ్మెల్యే రాజ్




ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు గురి కాకుండా మంచి లక్ష్యాన్ని పెట్టుకుని లక్ష్యం సాధించేంతవరకు విశ్రమించకుండా శ్రమించాలన్నారు. జిల్లా డి.కల్పన, సీఐ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుండి విద్యార్థులకు అల్పాహారం మధ్యాహ్న భోజనం, ఉచిత నోట్బుక్ లు డ్రస్సులు ఇస్తున్నారన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని బాగా చదవాలని, సెల్ ఫోన్లకు, చెడు అలవాట్లకు గురి కావద్దని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటకు మళ్లీ పూర్వ వైభవం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ అభివృద్ధి ఆలోచన



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఒకప్పుడు వ్యాపారానికి కేంద్రం, నేడు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న జోగిపేట పట్టణం, పాత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ముగింపు, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆలోచనలతో జోగిపేటకు కొత్త దిశ, ఒకప్పుడు జోగిపేట అంటేనే వ్యాపారం ప్రజల రాకపోకలు సందడితో కలకలలాడే పట్టణం, కానీ ఎన్ హెచ్ -161, నూతన రహదారి ఏర్పడిన తర్వాత, ప్రధాన రాకపోకలు పట్టణం వెలుపలికి మళ్లడంతో, జోగిపేట వ్యాపారంగంపై ప్రభావం పడిందనె ఆందోళన స్థానికుల్లో ఉంది, పట్టణంలో ప్రజల రాకపోకలు తగ్గితే, వ్యాపారం ఎలా పెరుగుతుంది! యువతకు ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయి? జోగిపేటకు పూర్వ వైభవం ఎలా వస్తుంది? ఇదే ఆలోచనతో ముందుకు సాగుతున్నారు మన మంత్రి దామోదర్ రాజనర్సింహ, జోగిపేట-అజ్జమర్రి వంతెన, జోగిపేట నుంచి అజ్జమర్రి గ్రామం వరకు రహదారి నిర్మాణం, రూ 80,కోట్లతో,నదిపై వంతెన ఏర్పాటు, ఇది కేవలం ఒక రకదారి కాదు, రెండు జిల్లాలను కలిపి అనుసంధానం, రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కు, మెరుగైన కనెక్టివిటీ, ప్రజల రాకపోకలకు కొత్త మార్గం, వ్యాపార అభివృద్ధికి కొత్త అవకాశాలు, జోగిపేట పట్టణానికి మళ్లీ ప్రజలు రాకపోకలు పెరిగే అవకాశం, ఇదే అభివృద్ధి ఆలోచన అంటే, ఏళ్లుగా పరిష్కార కోసం ఎదురుచూస్తున్న సమస్యలను గుర్తించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పనులు చేపట్టడం ఇది కేవలం రాజకీయ హామీ కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఆలోచన, "అందోల్ చెరువు పర్యాటక అభివృద్ధి" అందోల్ చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి, బోటింగ్ సౌకర్యాలు, రిసార్ట్ పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి, ఇలాంటి ఆలోచనలు కార్యరూపం దాల్చితే, ఆందోల్ ప్రాంతానికి పర్యాటక ఆకర్షణ పెరగవచ్చు, పర్యాటకులు వస్తే వ్యాపారం పెరుగుతుంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, జోగిపేట లో ప్రజల రాకపోకలు పెరిగే అవకాశం ఉంటుంది, మంత్రి యొక్క ఆలోచన, జోగిపేట భవిష్యత్తుకు బాట, పాత ప్రభుత్వాల కాలంలో పరిష్కారం కానీ సమస్యలను నేడు కొత్త ఆలోచనలతో, పరిష్కార మార్గాలు వెతుకుతున్న మంత్రి మన దామోదర రాజనర్సింహ, జోగిపేట అంటే కేవలం రోడ్లు కాదు, ప్రజల రాకపోకలు, వ్యాపారం, ఉపాధి, పర్యాటకం, పట్టణ భవిష్యత్తు మొత్తం అభివృద్ధి చెందాలి, జోగిపేటకు మళ్ళీ పూర్వ వైభవం రావాలి, అందోల్ అభివృద్ధి కొత్త శిఖరాలకు చేరాలి, ప్రజల రాకపోకలతో జోగిపేట మళ్ళీ కళకళలాడాలి, ఇదే మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆలోచన.

## మర్పల్లి గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న నీలి వెంకటరామ్ కుటుంబం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి గణేష్ పూజా కార్యక్రమంలో వేదమంత్రాలతో గణనాధుని కి పూజలు అందించి భక్తిశ్రద్ధలతో ఆయన దివ్య ఆశీస్సులు కురిపించాలని నీలి వెంకటరావు కుటుంబం సమేతంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

## గుండ్ల మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరప్ప యాదవ్ రా చ ప్ప స్వామి మందిరంలో పూజలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం గుండ్ల మర్పల్లి విలేజ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బీరప్ప యాదవ్ బడంపేట్ రాజప్ప స్వామి మందిరంలో పూజా కార్యక్రమం పాల్గొన్న టు తెలిపారు బడెంపేట రా చ ప్ప స్వామి ఆశీస్సులు మా తెలంగాణ ప్రజల పైన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం గుండ్ల మర్పల్లి ప్రజల కు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని మరొకసారి మా కుటుంబానీ ఎల్ల స్వామి వారి ఆశీస్సులు దీవెనలు సమృద్ధిగా దయచేయాలని గుండ్ల మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబీరప్ప యాదవ్ తెలిపారు

# రక్షిత మంచినీటి సరఫరా అందించడమే లక్ష్యం : మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి/గోదావరిఖని, సెప్టెంబర్-16, ప్రజాబలం ప్రతినిధి:** ప్రతి వీధిలోని చివరి ఇంటి వరకు పైప్ లైన్ ద్వారా రక్షిత మంచి నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పని చేస్తున్నారని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. యుఐడిఎఫ్ ప్రాజెక్ట్ లో భాగంగా 2వ డివిజన్ లో చేపట్టిన నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ మంచినీళ్ళశీ దించడానికి యుఐడిఎఫ్ పథకం ద్వారా రూ 88.00 కోట్ల నిధులతో నగరంలో కొత్తగా 8 ఉపరి తల జలాశయాలతో పాటు నీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రజలందరికీ రక్షిత మంచి నీరు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. రెండవ డివిజన్ లో రోడ్లు, కాలువలు, వీధి దీపాల ఏర్పాటు పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపు , కార్పొరేటర్ బాలసాని తిరుపతి , నాయకులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి గ్రామ ప్రజలఅభివృద్ధి క్షేమమేనా లక్ష్యం ,గ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంమర్పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో లో వోల్టేజ్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను మన గ్రామ సర్పంచ్ రామేశ్వర్ వెంటనే స్పందించి, విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మర్పల్లి గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నగ్రామ సర్పంచ్ మధుగురామేశ్వర్ , ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, గ్రామ సీనియర్ నాయకులు, పెద్దలు సుభాష్ యాదవ్, మహమ్మద్ గౌస్, మహమ్మద్ సలిమో ద్దీన్ , ఉప్పరి నగేష్ , దివాకర్ , భరత్,ప్రభుత్వ అధికారులువార్డ్ మెంబర్స్, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగగ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి ముందుకు సాగుదాం! ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం మర్పల్లి గ్రామ సర్పంచ్ ప్రజల కోసం... గ్రామ అభివృద్ధి కోస శీఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు వెన్నట్టే ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని గ్రామ సర్పంచ్ మదు గు రామేశ్వర్ తెలిపారు

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి




**జహీరాబాద్, సెప్టెంబర్ 16 ప్రజాబలం ప్రతినిధి:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని పీఆర్టీయూ టీఎస్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ అన్నారు. జహీరాబాద్ డివిజన్‌లోని ఆరు మండలాల సర్వసభ్య సమావేశం బుధవారం జహీరాబాద్‌లోని శుభం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. సుమారు 500 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. సమావేశంలో గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల సాధన పీఆర్టీయూ టీఎస్‌తోనే సాధ్యమైందన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల మాణయ్య మాట్లాడుతూ.. 51 శాతం ఫిట్‌మెంట్‌తో దసరా కానుకగా పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలను ఏకకాలంలో చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ తులసీరామ్ రాథోడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు పొందిన 35 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు కె. నరేష్‌గౌడ్, పీఆర్టీయూ టీఎస్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రావు, రాష్ట్ర సహాయ అధ్యక్షులు డి. శ్రీనివాస్, సురేందర్, వరాలు, డి. విట్టల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ను పరిశీలించిన మంత్రి నారా లోకేష్

నెల్లూరు స్టోన్ హౌస్ పేటలో ఆధునీకరించిన ఆర్ఎస్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. స్కూల్ మొత్తం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పి. నారాయణ, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.శరణి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రైతులు కూరగాయల శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలి..

## బ్రీడింగ్ సైంటిస్ట్ శ్రీమతి రుక్మిణీదేవి

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 16:** మధిర రైతువేదికలో ఏటీఎం ఆధ్వర్యంలో కూరగాయల రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పురుగు--తెగుళ్ల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏ ఆర్ ఎస్ మధిర బ్రీడింగ్ సైంటిస్ట్ & హెడ్ శ్రీమతి రుక్మిణీదేవి మాట్లాడుతూ కూరగాయల సాగులో రైతులు తమ ప్రాంతానికి అనుకూలమైన, అధిక దిగుబడి మరియు నాణ్యత కలిగిన రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఆరోగ్యకరమైన నారు, సరైన పంట దూరం, పంటకు అనుగుణమైన రకాల ఎంపిక తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఎంటమాలజీ సైంటిస్ట్ శ్రీమతి నాగస్వాతి మాట్లాడుతూ కూరగాయల పంటల్లో వచ్చే వివిధ రకాల పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి సమగ్ర పురుగు యాజమాన్య పద్ధతుల ద్వారా నియంత్రించుకోవాలని సూచించారు. తెల్లదోమ, తామర పురుగులు, ఆఫిడ్స్, మైట్స్, ఫ్రూట్ బోరర్ తదితర పురుగుల నివారణలో అవసరమైనప్పుడు మాత్రమే తగిన పురుగుమందులను లేబుల్ సూచనల ప్రకారం ఉపయోగించాలని తెలిపారు.

రైతులు ఐపీఎం (ఇంటిగ్రాటెడ్ పేస్ట్ మానేజ్మెంట్ ) పద్ధతులను పాటించాలని, పసుపు మరియు నీలం స్టిక్కీ ట్రాప్స్, ఫెరోమోన్ ట్రాప్స్, పొల పరిశుభ్రత, కలుపు నియంత్రణ, జీవ నియంత్రణ పద్ధతులతో పాటు అవసరమైనప్పుడు మాత్రమే రసాయన పురుగుమందులను వినియోగించాలని సూచించారు.




ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్, మధిర శ్రీ విష్ణు కూరగాయల సాగులో ఆధునిక సాగు పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, నీటి యాజమాన్యం మరియు పంటలో సరైన పోషకాల నిర్వహణపై రైతులకు వివరించారు. ఉద్యానవన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న సాంకేతిక సూచనలు మరియు పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధిర అగ్రికల్చర్ ఆఫీస ర్ సాయిదీక్షిత మాట్లాడుతూ కూరగాయల సాగులో రైతులు నేల పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం, సరైన నీటి యాజమాన్యం, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ మరియు సమగ్ర పురుగు యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. పురుగుమందులను అవసరమైనప్పుడు మాత్రమే, సూచించిన మోతాదులో మరియు లేబుల్ సిఫార్సుల ప్రకారం ఉపయోగించాలని తెలిపారు. ఏటీఎండైరెక్టర్లు గోపాల్ రావు మరియు శ్రీమతి శ్రీలక్ష్మి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని, ఏటీఎంద్వారా నిర్వహిస్తున్న రైతు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు పాల్గొని కూరగాయల రైతుల సమస్యలు, రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం మరియు వ్యవసాయ అభివృద్ధిపై మాట్లాడారు. అనంతరం రైతులు తమ పొలాల్లో ఎదుర్కొంటున్న పురుగులు, తెగుళ్ళ, రకాల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం మరియు మార్కెటింగ్ కు సంబంధించిన సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా, శాస్త్రవేత్తలు వాటిపై తగిన సాంకేతిక సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఏఈ వో లు ప్రవళిక, సుష్మ, జిష్ణు మరియు రైతులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎండిఓ వీరస్వామి..



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 16:** పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి లో ఉన్న మోడల్ స్కూల్ ని ఎండిఓ వీరస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎండిఎం రికార్డ్స్ వంట సామాగ్రి వంటలు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు మెనూ పాటించటం మరియు శుభ్రత రుచి ఇవన్నీ చక్కగా ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపల్ ని మరియు ఇన్చార్జిలను అభినందించారు. విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కింద కూర్చొని భోంచేస్తున్నామని కిచెన్ షెడ్డు డైనింగ్ హాలు శాంక్షన్ చేయవలసిందిగా ఎండిఓ వీరస్వామి ని అభ్యర్థించారు. కార్యక్రమంలో టేకులపల్లి పంచాయతీ సిబ్బంది. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టీ బి రూపస్ మిడ్ డే మీ ఇన్చార్జిలు రాంబాబు దావూద్ పాషా మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మీ క్యాంపస్.. మీ హక్కు..”

## ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులతో వంశీచంద్ రెడ్డి

న్యూఢిల్లీ: ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన యువ మిత్రులు, ఉత్సాహభరితమైన విద్యార్థులతో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఎన్ఎస్‌ఏ జాతీయ ఇన్‌చార్జ్ శ్రీ వంశీచంద్ రెడ్డి మమేకమయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థుల ఉత్సాహం, ఆలోచనలు, ప్రజాస్వామ్యంపై వారి నిబద్ధత విశ్వవిద్యాలయ క్యాంపస్‌లు ప్రజాస్వామ్య భాగస్వామ్యం, విద్యార్థుల ప్రాతినిధ్యానికి కీలక వేదికలుగా ఉన్నాయనే విషయాన్ని మరోసారి గుర్తుచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

“మీ క్యాంపస్.. మీ హక్కు” అనే నినాదం విద్యార్థులు తమ క్యాంపస్‌కు సంబంధించిన అంశాలపై చురుకుగా పాల్గొనడం, భావ ప్రకటనా స్వేచ్ఛను పరిరక్షించడం, అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించడం, విద్యార్థుల సమస్యలపై మరింత బలమైన ప్రాతినిధ్యాన్ని సాధించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తుంది.

డీయూఎస్‌యూ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా విద్యార్థి సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా సంస్కరణలు, స్కాలర్‌షిప్‌లు, మానసిక ఆరోగ్య సహాయం, కెరీర్ అవకాశాలు వంటి అంశాలను ఎన్ఎస్‌యూఐ ప్యానెల్ ప్రస్తావించింది.

6 4 12 ప్యానెల్ ద్వారా విద్యార్థులు డీయూఎస్‌యూ ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొని, తమకు సంబంధించిన సమస్యలపై తమ గొంతును వినిపించాలని పిలుపునిచ్చారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com